


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 30 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 18




## భూ భారతి చట్టంలో ప్రతి భూ సమస్యకు
# శాశ్వత పరిష్కారం



రైతులకు భూ భారతి చట్టం శ్రీరామరక్ష

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

సూర్య ఉమ్మడి బ్యూరో వరంగల్, ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ : భూ భారతి చట్టంలో ప్రతి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రైతులకు భూ భారతి చట్టం శ్రీరామరక్ష అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.భూ భారతి - 2025 చట్టం పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా మంగళవా రం వరంగల్ పట్టణంలోని నాని గార్డెన్స్ లో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే లతో కలసి పాల్గొన్నారు. సభా మిగతా 2లో..

## రబీ ధాన్యం కొనుగోలులో
# తీవ్ర జాప్యం...!

- జిల్లా వ్యాప్తంగా నిలిచిన ధాన్యం కొనుగోళ్లు... అన్నదాత ఆక్రందన
- ప్రభుత్వం పై సోషల్ మీడియాలో, గ్రామాలలోని వాట్సప్ గ్రూపులలో విమర్శల వెల్లువ
- బోనస్ డబ్బులు మిల్లర్ల పాలంటూ ఆందోళన
- పది రోజులుగా కాంటాల కోసం ఎదురుచూపులు...
- కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లకు ఫిర్యాదుల వెల్లువ
- మంత్రి సీతక్క సహాయం కోసం ఎదురుచూపులు
- కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని రైతుల విజ్ఞప్తి



ములుగు, సూర్య ప్రతినిధి ఏప్రిల్ 28 (మేజర్ న్యూస్): రైతులకు బోనస్ ప్రక టించి అన్నదాత గుండెల్లో దేవుడిలా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల నకు మసకబారుతుంది. మా ధైర్యం.. మా ఆశ నీవే సీతక్క అంటూ అన్నదాతల చేతులు మంత్రి సీతక్కను వేడుకుంటున్నాయి. మా మంత్రి సీతక్క మాకు అండగా నిలుస్తారని అన్నదాతలు ఎదురుచూస్తున్నారు. అయితే అన్నదాతకు అండగా నిలు స్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆచరణలో మాత్రం రైతులను మిగతా 5లో..

## ఆదర్శగ్రామం గంగదేవిపల్లికి
# త్రాగునీటి సమస్య

బిల్లు చెల్లించలేదని వాటర్ స్కీమ్ కు కరెంట్ కట్

సమస్య పరిష్కరించాలి - కూసం రాజమౌళి

2 లో




6 లో




## జైలు నుండి బయటకు వచ్చే
# దొంగలపై నిఘా పెట్టాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

## పుష్కరాల పనుల్లో
# వేగం పెంచాలి

సరస్వతీ పుష్కరాల పనుల పురోగతిపై అసంతృప్తి

అధికారుల సమన్వయంతో పని చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

5 లో



# భూ భారతి చట్టంలో ప్రతి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం

మొదటి పేజీ తరువాయి..

ప్రారంభానికి ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా అందులోని అంశాలను జిల్లా కలెక్టర్ సత్య శారద కూలంకషంగా వివరించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి దేశంలోని 18 రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించామని, దేశానికి రోల్ మోడల్ గా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకు వచ్చామని తెలిపారు. రైతుల వారసత్వంగా వచ్చే భూమిలో అనుభవించలేక అనేక సమస్యలు ఏర్పడ్డ ఈ ధరణి నుంచి చిన్న చిన్న సమస్యలు మార్చుకొనుటకు ప్రతిదీ కోర్టు ద్వారా పరిష్కరించుటకై నిరుపేద రైతులకు సాధ్యం కాలేదని, కానీ ప్రస్తుతం ఉన్న ప్రజా పాలన ప్రభుత్వ రైతు శ్రేయస్సు కోసం సమస్యలు పరిష్కరించుటకు రెండించల వ్యవస్థను తీసుకు వచ్చి రైతులకు అండగా నిలిచిందని అన్నారు. భూ భారతి చట్టం రైతుల పాలిట భద్రత నేస్తం అని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చామని, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన చట్టాన్ని అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఉపయోగపడే విధంగా చట్టాలను అమల్లోకి తీసుకువస్తుందన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను అందులోని అంశాలను పరిశీలించి, రాష్ట్ర వ్యాప్తంగా మేధావులు, రైతులు సలహాలు సూచనలతో రూపొందించిన మార్గదర్శకాలతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. దేశంలోనే భూ సమస్యల పరిష్కారం కోసం అద్భుతమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. ఈ చట్టంలో ఫలితాలను చూడాలని రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. భూభారతి చట్టం పై రాష్ట్రం లోని అన్నీ మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్న మీ ఇంటి వద్దకే రెవెన్యూ అధికారులను పంపించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి వాటిని పరిష్కరిస్తారని అన్నారు. 2020లో వచ్చిన ధరణి చట్టానికి భూ సమస్యలను పరిష్కరించే ఎలాంటి రూల్స్ లేవన్నారు. ప్రతి భూ సమస్య పరిష్కారానికి





భూభారతి చట్టంలో మార్గాలు ఉన్నాయన్నారు. సాదా బైనమా అంశాలను ధరణిలో పొందు పరచలేదన్నారు. ధరణి విషయమై భూ సమస్యల పరిష్కారం కోసం కోర్టుల వరకు వెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్రంలో అప్పుల భారం ఉన్నా కూడా పేదవాడి కలను సాకారం చేసేందుకు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. పేదవారికి చెందిన భూమిని పేదవారికే ఇచ్చేందుకు భూ భారతి చట్టం తోడ్పడుతుందన్నారు. ఏ ఒక్క నిరుపేద రైతన్న ఏ ఆఫీస్ చుట్టూ తిరిగినవసరం లేదని, మీ ముందుకే అధికారులు వస్తారని అన్నారు. రైతులకు ఒక్క పైసా కూడా ఖర్చు లేనివిధంగా భూ భారతి చట్టం ద్వారా భూ సమస్య పరిష్కారానికి ఉపయోగ పడుతుందన్నారు. అప్లికేషన్ ఫారాన్ని అధికారులే అందజేస్తారని అన్నారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టం రైతుల చుట్టమని పేర్కొన్నారు. న్యాయమైన ప్రతి సమస్యను అధికారులు పరిష్కరించాలని సూచించారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, 20 లక్షల ఇళ్లను కట్టించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. మొదటి విడతలో నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం అత్యంత నిరుపేదలకు అందిస్తుందన్నారు. తమది పేదల ప్రభుత్వం అని పేర్కొన్నారు. పేదవాడి ప్రభుత్వము. సన్న బియ్యం మాదిరిగానే భూభారతి చట్టంతో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఎన్ని ఇబ్బందులు ఉన్నా అంకితభావంతో ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు – భూ భారతి చట్టం అని ఈ చట్టం లో హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, మ్యాప్ తయారీ ,పెండింగ్ సాదాబైనామా ధరఖాస్తుల పరిష్కారం అవకాశం ఉందన్నారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయాలని, భూమి హక్కులు మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదుకు, పాసు పుస్తకాలలో భూమి పటం ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారనికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, వ్యక్తికి ఆధార్ భూమికి భూధార్ కార్డుల జారీ చేస్తున్నట్లు చట్టంలో ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ భూభారతి చట్టం ఎంతోమంది మేధావులు, రైతులు, ఎన్నో వర్గాల అభిప్రాయాలు, ఆలోచనల మేరకు చేసినదే ఈ చట్టం అని అన్నారు. ఈ చట్టం వందేళ్లు వర్ధిల్లుతుందని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికి ఈ చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. రైతులు, ప్రజలు ఈ చట్టంపై పూర్తి అవగాహనను పెంపొందించుకోవాలని కోరారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రైతులకు భూమి అంటే ఆత్మగౌరవం, విశ్వాసమని అన్నారు.రైతుకు భూమికి విడదీయని బంధం ఉంటుందన్నారు. రైతులకు అనేక సందర్భాలలో భూమి అండగా ఉంటుందన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో రైతులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడారు. కార్యక్రమంలో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులతో పాటు వరంగల్, ఖిలా వరంగల్ మండలాల్లోని రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆదర్శగ్రామం గంగదేవిపల్లికి త్రాగునీటి సమస్య

### బిల్లు చెల్లించలేదని వాటర్ స్కీమ్ కు కరెంట్ కట్

### సమస్య పరిష్కరించాలి - కూసం రాజమౌళి




గీసుగొండ ఏప్రి 29 మేజర్ న్యూస్ (సూర్య): దేశంలోనే ఆదర్శగ్రామం..ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్న గ్రామం..నిరంతరం విదేశీయుల సందర్శన..పలు గ్రామాలకు మార్గదర్శి..అలాంటి గ్రామానికి త్రాగు నీటి సమస్య ఏర్పడింది.పిడబ్ల్యూఎస్ వాటర్ స్కీమ్ కు పెండింగ్ కరెంట్ బిల్లు చెల్లించలేదని కనెక్షన్ తొలగించారని గ్రామ మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వాటర్ స్కీమ్ కు చెల్లింపులో భాగంగా చెక్కులు పంపిణీ చేసిన అవి ఫ్రీజ్ చేయడం, పంచాయతీలో నిధులు సరిగా లేకపోవడం,ఎస్టీవోలో జమ కాకపోవడంతో సమస్య ఏర్పడిందని మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి తెలిపారు. అధికారులు వేసవికాలంలో ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం బాధాకరమని,గ్రామంలో త్రాగునీటికి ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉందని, వెంటనే వాటర్ స్కీమ్ కు కరెంట్ ఇప్పించి గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య ఏర్పడకుండా చూడాలని జిల్లా పంచాయతీ అధికారిని కూసం రాజమౌళి కోరారు.



## నీట్ పరీక్షకు కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్ సూర్య: మే 4న జరగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్–2025 కు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ నీట్ –2025 పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .మే 4వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నీట్–2025 పరీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.జిల్లా నుంచి 582 మంది విద్యార్థులు ఈ నీట్ పరీక్షకు హాజరుకానున్నట్లు వెల్లడించారు. వీరికి జిల్లా కేంద్రంలోని గీతా నగర్ లో గల ఏబీవీ డిగ్రీ కళాశాలలో 504మంది అభ్యర్థులు, అలాగే పెంబర్తిలోని ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఐఎస్ రెసిడెన్షియల్ విద్యా సంస్థలో 78మంది అభ్యర్థులతో మొత్తం 2 నీట్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా తగిన చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష రాసేందుకు వీలుగా తరగతి గదుల్లో బెంచీలు, కుర్చీలు లైటింగ్, ఫ్యాన్లను సమకూర్చాలన్నారు. అలాగే తాగునీరు, మూత్రశాలలు, తదితరాల వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు.సీసీ కెమెరాల పనితీరును సరిచూసుకోవాలని, ఏవైనా పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాల పనితీరు బాగోలేకుంటే కొత్తవి బిగించాలన్నారు.నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా తరగతి గదులను శుభ్రంగా ఉంచాలని, పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు.అదే విధంగా పరీక్ష రాసే సమయానికి కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలు చేయాలన్నారు. జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలన్నారు. భద్రత దృష్ట్యా పరీక్ష కేంద్రాల వద్ద గస్తీ పటిష్టంగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలని, ఆరోగ్య శాఖ సిబ్బంది, సరిపడా ఔషధాలు అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేశాకే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని సూచించారు. అభ్యర్థులు హాండ్ కర్చీఫ్, మొబైల్ ఫోన్లు, వాచ్, బెల్ట్, పెన్, పెన్సిల్, రబ్బర్, శార్పనర్, ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రంలోకి అనుమతి లేదని స్పష్టం చేశారు. సమీక్ష సమావేశంలో విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈఓ రమేష్, జీసీడీఓ గౌసియా బేగం, డీఎంహెచ్ఓ మల్లిఖార్జున్ రావు, ఏబీవీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ నాయక్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.





## ప్రమాదాల నివారణకు రహదారులపై హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి

### రహదారి భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, ఏప్రిల్ 29 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రమాదాల నివారణకు రహదారులపై హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రహదారి భద్రతపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ, ఇతర ప్రధాన రహదారులు కలిసే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్ లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న చోట్లలో ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులు, బ్లింకర్లు, తెల్ల రంబుల్ స్ట్రిప్స్ లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.రాఘవపూర్ శివారు నుంచి బస్టాండ్ వరకు, ఛాగల్ శివారు నుంచి బస్టాండ్ వరకు, ఘనపూర్ (స్టేషన్) నుంచి పల్లగుట్ట క్రాస్ రోడ్స్ వరకు, అలాగే జనగామ మున్సిపాలిటీ పరిధిలోని డివైడర్ ల వద్ద, కోమల్ల టోల్ గేట్ తర్వాత డాబాల వద్ద ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా రెయిలింగ్, సీసీ కెమెరాలు, లైటింగ్ ను, బ్లింకర్ లను, హెచ్చరిక బోర్డులను, ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారుల్లో, శివారు ప్రాంతాల్లో గల దాబాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించాలని ఎక్సైజ్, పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు.అదే విధంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్ లు ద్విచక్ర వాహనం నడిపితే వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రహదారి భద్రతా ప్రమాణాలను ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనపై సమీక్షించారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో గల బస్టాండ్ లు, రైల్వే స్టేషన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, మాదకద్రవ్యాల నిర్మూలన గురుంచి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.సమీక్ష సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి జీవీ. శ్రీనివాస్ గౌడ్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత జిల్లా అధికారులు, ఎక్సైజ్ అధికారులు,పాల్గొన్నారు.

## కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామదేవతలకు పూజలు



గణపురం రూరల్, ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ సూర్య : కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వైశాఖమాసం వసంత రుతువు ఉత్తరాయణం శుక్ల విదియ కృత్తిక నక్షత్రం మంగళవారం పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి నెల నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా గ్రామ దేవతలకు పంచామృతాలతో అభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా కోట గుళ్ళు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు గ్రామదేవతలకు హారతి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు నాగపురి శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు రౌతు కిషోర్, పాణిగంటి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయం.. ప్రసన్నాంజనేయం

### ప్రారంభమైన 21 రోజుల అర్ధ మండల దీక్షలు

### పంచముఖిలో మాలాధారణ కోసం పోటెత్తిన స్వాములు

గీసుగొండ ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం కాషాయమయ మైంది.జై శ్రీరామ్,జై హనుమాన్ నామస్మరణతో అంజన్న సన్నిధి మార్మోగింది వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని వరంగల్ నర్సంపేట రోడ్డు పక్కన ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో 21రోజుల అర్ధం మండల దీక్షలు ప్రారంభమయ్యాయి.హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అర్ధమండల దీక్షలు స్వీకరించారు.ఆలయ ప్రధాన అర్చకులు జాగర్లపూడి అయ్యప్ప శర్మ హనుమాన్ స్వాములకు మాలధారణ చేశారు.





అంజన్న దీక్షాపరుల సంకీర్తనలతో స్వామి పరిసరాలు భక్తి పారవశ్యంతో పులకించాయి.భక్తులు శ్రీరామ భక్తుడు హనుమంతుడిని తమ సంకీర్తనలతో కొలిచారు.అంజన్న దీక్షాపరులతో పంచముఖ ఆంజనేయ స్వామీ పుణ్యక్షేత్రం మంగళవారం కాషాయవర్ణాన్ని పులుముకుంది. స్వామికి పాలు,పంచామృతాలతో అభిషేకాలు,ఆకు పూజలుచేసి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. అర్ధమండల దీక్షలు మే 2వ తేదీ వరకు సేకరించవచ్చని అర్చకులు అయ్యప్ప శర్మ తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లాల నుండి అత్యధిక సంఖ్యలో అంజన్న దీక్షాపరులు ఆలయానికి తరలివచ్చారు.కాగా ఆలయంలో హనుమాన్ జయంతి వరకు ప్రతిరోజు మూల మంత్రం హోమం జరుగుతుందని,మూల మంత్ర హోమంలో పాల్గొంటే ఎలాంటి దోషాలైనా తొలగిపోతాయని ఆయన తెలిపారు.ఆలయానికి వచ్చే హనుమాన్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ సీతా ఆనంద్ సా బ్రదర్స్ తెలిపారు.

# ఉపాధ్యాయుడు చంద్రమౌళి కి మహతి కవి భూషణ పురస్కారం

### పహల్గం అమానుషం పై తన కవిత కు దక్కిన అరుదైన గౌరవం

### చంద్రమౌళికి సహచర ఉపాధ్యాయుల అభినందనలు

గణపురం రూరల్ ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ సూర్య: మహతి సాహితి కవి సమ్మేళనం హైదరాబాద్ రవీంద్రభారతి లో సోమవారం 28 న నిర్వహించిన కవి సమ్మేళనం లో గణపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు దాసరి చంద్రమౌళికి మహతి కవి భూషణ పురస్కారం దక్కింది.ఈ సమ్మేళనం లో తెలుగు రాష్ట్రాల కవులే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర తో పాటు వివిధ రాష్ట్రాల నుండి సుమారు 120 మంది కవులు కవితగానం చేయగా.ఈ కవి సమ్మేళనం లో పహల్గం అమానుషం పై తన కవిత ను దాసరి చంద్రమౌళి వినిపించారు. తన కవితా గానం తో పద్మశ్రీ డాక్టర్ కొలకలూరి ఇనాక్, సినీ గేయ రచయిత సాధనాల వేంకట స్వామి నాయుడు, జానపద కళా అకాడమీ పూర్వ అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణ వంటి ప్రముఖుల ప్రశంసలు కురిపించారు. అనంతరం పద్మశ్రీ డా. కొలకలూరి ఇనాక్ చేతుల మీదుగా ముఖ్య, విశిష్ట అతిథుల సమక్షంలో మహతి అధ్యక్షులు అడిగొప్పుల సదయ్య దాసరి చంద్రమౌళి కి వారు చేస్తున్న సాహిత్య సేవను, తెలుగు భాషాభివృద్ధికి వారు చేస్తున్న కృషికి అభినందిస్తూ మహతి కవి భూషణ పురస్కారం



ప్రధానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమం లో మహతి అధ్యక్షులు అడిగొప్పుల సదయ్య, పొర్ల వేణు గోపాలరావు, యనమండ్ర వరలక్ష్మి, డి ఎస్ వి మహాలక్ష్మి, దొంతరాజు విజయలక్ష్మి,ముక్కాసత్యనారాయణ ,కామేశ్వర రావు,మధు మురళి తదితర సాహితీ వేత్తలు పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న దాసరి చంద్రమౌళికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్ తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

# తెలంగాణ జన సమితి పార్టీ ఏడవ ఆవిర్భావ వేడుకలు



### జెండా ఎగరవేసిన పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గం ఇన్చార్జ్ ఎలిశాల రాజేష్

వర్ధన్నపేట మేజర్ న్యూస్ సూర్య ఏప్రిల్ 29: తెలంగాణ జన సమితి పార్టీ ఏడవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఇల్లంద గ్రామంలో తెలంగాణ జన సమితి పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ ఎలిశాల రాజేష్ ఇంటి ఆవరణలో జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎలిశాల రాజేష్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ తెలంగాణ ఉద్యమ సమయంలో నీళ్లు నిధులు నియామకాలపై తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాలను ఏకం చేసి ఎన్నో పోరాటాలకు పిలుపునిచ్చి రాష్ట్రాన్ని సాధించినం సబ్బండ వర్గాల ఆశయ సాధన కోసం పుట్టిన పార్టీ తెలంగాణ జన సమితి పార్టీ ప్రొఫెసర్ కోదండరాం సార్ ఆశయాలతో ముందుకు వెళతామని ప్రజల పక్షాన ఎప్పటికీ పోరాటం చేస్తూ వారి వెంట ఉంటామని తెలియజేస్తూ ఏడవ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ వర్ధన్నపేట మండల నాయకులు పెద్దూరు నాగరాజు పరకాల అజయ్ కుమార్ పాల్గొన్నారు.



## ఉల్లాస్, న్యూ ఇండియా లెట్రిసి జిల్లాలో అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 29 (మేజర్ న్యూస్): ఉల్లాస్ న్యూ ఇండియా లెట్రిసి జిల్లాలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ తన చాంబర్లో జిల్లాలోని వివిధ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని డిఆర్డిఏ, పాఠశాల విద్యాశాఖ,ఇంటర్మీడియట్ విద్యాశాఖ, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయపరచుకొని జిల్లాలో వయోజనుల స్త్రీల, పురుషుల అక్షరాస్యత పెంచడం కోసం కృషి చేయాలని అన్నారు. డిఆర్డిఏ ఆధ్వ ర్యంలో జిల్లాలోని మహిళా సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళ నిరక్షరా స్యులను గుర్తించి వివరాలు సేకరించాలని, జిల్లాలోని వివిధ అన్ని శాఖల పరిధిలోని వయోజనులైనటువంటి నిరక్షరాస్యులను గుర్తించి సకాలంలో విద్యాశాఖకు వారి వివరాలు అందజేయాలని తెలిపారు. నిరక్షరాస్యులను గుర్తించిన అనంతరం స్వచ్ఛందంగా వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని, షెడ్యూల్ ప్రకారం అక్షరాస్యత పెంపొందించే కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంపత్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి గోపాలరావు, డి డబ్ల్యూ ఓ శిరీష, డిపిఓ దేవరాజ్, డిఐఈఓ చంద్రకళ, అడల్ట్ ఎడ్యుకేషన్ జిల్లా నోడల్ అధికారి వేణుగోపాల్, ఐటీడీఏ తరపున ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఓపెన్ స్కూల్ సొసైటీ జిల్లా బాధ్యులు అప్పని జయదేవ్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ గుల్లపెల్లి సాంబయ్య, వివిధ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారానికే

# భూభారతి చట్టం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

### నడికూడ మండలం నర్సక్కపల్లి లో నిర్వహించిన భూ భారతి చట్టం

### అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పరకాల ఆర్డీవో నారాయణ, తహసీల్దార్ నాగరాజు



నడి కూడ, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్ సూర్య: భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని, ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్కపల్లి లోని సాయిరాం గార్డెన్ లో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసు కువచ్చిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం



నూతనంగా అమల్లోకి తీసుకు వచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శ కాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా అందులోని అంశాలను పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ రైతులకు, ప్రజలకు చదివి వినిపించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పలు భూ సమస్యలను కలెక్టర్, అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి ఉన్న అవకాశాలను ఈ సందర్భంగా రైతులకు ప్రజలకు ఆర్డీవో, తహసిల్దార్ వివరించారు. అవగాహన సదస్సులో పాల్గొన్న రైతులు, ప్రజలను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రతి మండలంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూభారతి చట్టంలోని మార్గదర్శకా లను ముద్రించిన కరపత్రాలను చదివి అవగాహన పెంపొందిం చుకోవా లన్నారు. కొద్ది రోజుల్లోనే ప్రతి రెవెన్యూ గ్రామంలో భూ సమస్యల పరిష్కారా నికి రెవెన్యూ సదస్సులు నిర్వహించుకోనున్నట్లు తెలిపారు. రికార్డుల్లో చోటు చేసుకున్న తప్పులను సవరించుకునేందుకు భూభారతి చట్టం ద్వారా అవకాశం ఉందన్నారు. తప్పుగా ఏవైనా పాస్ బుక్కులు ఇచ్చినట్లయితే వాటిని క్యాన్సిల్ చేసే అవకాశం ఉందన్నారు. వచ్చే ఏప్రిల్ వరకు పహాణీల్లో తప్పులను సవరించుకునే అవకాశం ఉందన్నారు. భూభారతి చట్టంలో ముఖ్య మైన అంశం అప్పీలు వ్యవస్థ అని పేర్కొన్నారు. భూ సమస్యలు ఉన్నట్లయితే వాటిపై అప్పీలు చేసుకునే అవకాశం భూభారతి చట్టంలో ఉందన్నారు. 90 శాతం భూ సమస్యలు జిల్లాలోనే పరిష్కరించుకునే అవకాశం భూభారతి చట్టం కల్పించిందన్నారు. 15 రోజుల్లో భూభారతి చట్టం ఆన్లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. భూభారతి చట్టంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనపరిచిన నడికూడ జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు వైష్ణవి, హరీష్, ఊమిక కు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అదేవిధంగా భూభారతి సంబంధిం చిన పోస్టర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు పాల్గొన్నారు.



## భూభారతి చట్టంలోని అప్పీలు ద్వారా భూ సమస్యలకు పరిష్కారం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

### పరకాల లోని ఆర్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన భూభారతి చట్టం పై అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఆర్డీవో డాక్టర్ నారాయణ



పరకాల, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్ సూర్య: భూభారతి చట్టంలో ముఖ్యంగా అప్పీలు వ్యవస్థ ఉందని, అప్పీలు చేసుకోవడం ద్వారా భూ సమస్యలను విచారించి హక్కులు పొందడానికి భూభారతి చట్టం తోడ్పడుతుందని హను మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా పరకాలలోని ఆర్ఆర్ గార్డెన్ లో భూభారతి-నూతన ఆర్వోఆర్ చట్టం పై పరకాల మండలం పరిధిలోని గ్రామాలు, మున్సిపాలిటీ పరిధిలోని రైతులు, ప్రజలకు అవగాహన కల్పించారు. సదస్సులో భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ రైతులు, ప్రజలకు చదివి వినిపించారు. సదస్సులో పరకాల పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపల్ పరిధిలోని రైతులు, ప్రజలు తాము గత కొంత కాలంగా ఎదుర్కొంటున్న భూసమస్యల పరిష్కారం గురించి జిల్లా కలెక్టర్, అధికారాలకు వివరించగా ఆర్డీవో సమాధానమిచ్చారు. రైతులు ప్రజలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టంలోని మార్గ దర్శకాలను రైతులు, ప్రజలు తెలుసుకోవాలన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధిం చిన కరపత్రాలను అందించామని, అందులోని ప్రతి సెక్షన్ గురించి సద స్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తెలుసుకొని తమ తమ గ్రామాల్లోని రైతులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. భూభారతి చట్టానికి సంబంధించి అన్ని అంశాలు జూన్ రెండో తేదీ నుంచి అందుబాటులోకి రానున్నాయని అన్నారు. భూ సమస్యలపై భూభారతి చట్టం ద్వారా అప్పీల్ చేసుకున్న ట్లయితే వాటిని విచారించి చట్టం ద్వారా తగిన పరిష్కారం లభిస్తుందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి కొత్తగా సాదా బైనామా ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని అవగాహన సదస్సులలో పాల్గొన్న రైతులు, ప్రజలు తమ దృష్టికి తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాలు, హనుమకొండ అర్బన్ ప్రాంతం తో పాటు పరకాల టౌన్ కు సంబంధించి రైతులు, ప్రజలు సూచించిన విధంగా సాదాబైనామా దరఖాస్తుల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. త్వరలో భూభారతి ఆన్లైన్ పోర్టల్ అందుబాటులోకి రానుందని, భూ సమస్యల పరిష్కారం కోసం పోర్టల్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ రాజిరెడ్డి, కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వరరావు, తదితరులతో పాటు పరకాల పరిధిలోని వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



# పుష్కరాల పనుల్లో వేగం పెంచాలి



### సరస్వతీ పుష్కరాల పనుల పురోగతిపై అసంతృప్తి

### అధికారుల సమన్వయంతో పని చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





కాళేశ్వరం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య: పుష్కరాల పనుల్లో వేగం పెంచాలని,సరస్వతీ పుష్కరాల పనుల పురోగతిపై భూపాలపల్లి జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో మే 15 నుండి నిర్వహించే సరస్వతి పుష్కరాల పనులను విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం ఏర్పాటు, టెంట్ సిటి ఏర్పాటు, పార్కింగ్ ప్రదేశాలు, జాయ్ రైడ్, సత్రం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్న ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం ఈఓ కార్యాలయంలో పనులు పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు, రెవెన్యూ, పోలీస్, దేవాదాయ, ఇరిగేషన్, విద్యుత్, ఆర్ డబ్ల్యూఎస్, పీఆర్, రవాణా, వైద్య తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విఐపి ఘాట్ వద్ద టెంట్ సిటీ, ఎగ్జిబిషన్, ఫుడ్ కోర్టు, స్టాళ్లు, కిడ్స్ జోన్ తదితర ఏర్పాటు చేయుటకు మార్కింగ్ చేయాలని తహసీల్దార్ ను ఆదేశించారు. విఐపి ఘాట్ వెళ్ళు రహదారి నిర్మాణానికి మార్కింగ్ చేయాలన్నారు. జాయ్ రైడ్ చేసేందుకు కౌంటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. సమయం లేదని పనుల్లో వేగం పెంచాలని సూచించారు. సరస్వతి పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పుష్కరాలను అత్యంత ఘనంగా నిర్వహించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. పుష్కరాల సందర్భంగా వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రత్యేక ఘాట్లు, తాత్కాలిక వసతి కేంద్రాలు, ఆరోగ్య శిబిరాలు, తాగునీటి ఏర్పాట్లు, పరిశుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఈ పుష్కరాలలో ప్రత్యేకంగా ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు స్టేజి ఏర్పాట్లు, విద్యుద్దీకరణ చేయాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ప్రవచన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రెవెన్యూ, పోలీస్, దేవాదాయ శాఖల అధికారులు సంయుక్తంగా పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి విద్యుద్దీకరణ చేయాలని సూచించారు. విధులు నిర్వహించే సిబ్బందికి నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, పార్కింగ్, ఆర్టీసీ ప్రదేశాల్లో సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని తెలిపారు. భక్తులు నదిలోకి వెళ్ళడానికి అనువుగా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, దేవాదాయ శాఖ ఎస్ ఈ కనక దుర్గా ప్రసాద్, డిపిఓ నారాయణ రావు, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధు సూదన్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈలు తిరుపతి రావు, వెంకటేశ్వర్లు, నళిని, ఆబ్కారీ ఈఎస్ శ్రీనివాస్, కాటారం డిఎస్పీ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం

### దంతాలపల్లి లోభూ భారతి చట్టం పై అవగాహన

### డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్

### కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

దంతాల పల్లి, ఏప్రిల్ 29 ( సూర్య న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతి – చట్టం 25, అవగాహన రెవెన్యూ సదస్సు మంగళవారం, దంతాలపల్లి మండల కేంద్రం శ్రీ సాయి బాలాజీ గార్డెన్లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలు గా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునా యక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి ఇది ఎంతో కృషి చేస్తుందని గ్రామాల్లో ఉన్న వివిధ భూ సమస్యలను తాసిల్దార్ ఆర్డీవో కలెక్టర్ లకు సమస్య పరిష్కరించే అధికారాన్ని ఇచ్చిందని అన్నారు గ్రామాల్లో ఉన్నటువంటి రైతులు వారికి ఉన్నటువంటి భూ సమస్యలను పరిష్కరించుకో వచ్చని తెలియజేశారు, ఇది వచ్చే నెల మే రెండో తారీకు నుంచి ప్రారంభం కానున్నట్లుగా తెలియజేశారు అందుకే ప్రజలకు ఈ కార్యక్రమం పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలియజేశారు , ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు.రెవెన్యూ సదస్సులో ఏడి ఎస్ఎల్ఆర్ ఏ. నరసింహమూర్తి, డిఏఓ విజయనిర్మల,స్థానిక తహసిల్దార్ ఉప్పుల సునీల్ రెడ్డి, ఏవో వాహిని,ఏఎంసి చైర్మెన్ బట్టు నాయక్, కాంగ్రెస్ నాయకులు పొన్నొటి బాలాజీ సంపెట రాము మోహన్, లింగారెడ్డి రాములు ఏవో దీక్షిత్ ఉదయ్, శిరీష సంబంధిత అధికారులు పాల్గొన్నారు.









## రబీ ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం...!

మొదటి పేజీ తరువాయి..

విస్మరిస్తున్నారని విమర్శలు ములుగు జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. రైతులకు బోనస్ ప్రకటించి అన్నదాత గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న కాంగ్రెస్ పాలకులు ప్రస్తుత రబీ కాలంలో ధాన్యం కొనుగోలు జరుగుతున్న జాప్యానికి విమర్శల పాలు కావలసి వస్తుంది. పారదర్శకమైన పాలనను అందిస్తూ రైతులకు మద్దతుగా నిలుస్తున్నామంటూ జిల్లా అధికారులు, ప్రభుత్వం ప్రకటిస్తున్న రోడ్డుకిరువైపులా, జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో పేరుకుపోయిన ధాన్యం రాశులు ప్రభుత్వ ప్రకటనను ప్రశ్నిస్తున్నాయి. రైతులకు భరోసా కల్పించేందుకు జిల్లా కేంద్రంలో పౌరసరఫరా శాఖ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు సమస్యలపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్టు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఈ మేరకు టోల్ ఫ్రీ నెంబర్ పత్రికల్లో, వాట్సఅప్ గ్రూపులలో ప్రచారం జరగడంతో జిల్లా వ్యాప్తంగా ఫిర్యాదుల వెల్లువ టోల్ ఫ్రీ నెంబర్ కు కొనసాగుతున్నాయి. దీంతో రైతులు ఎంతగా ఇబ్బందులకు గురవుతున్నారు అర్థమవుతుంది. గత పది రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరవేసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే నాధుడు లేక రైతన్నలు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే అకాల వర్షాలతో ఆగమాగం అయి, సగానికి పైగా నష్టపోయిన రైతు పెట్టిన పెట్టుబడి రాబట్టు కొనేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆరబెట్టి కొనుగోలు కోసం ఎదురుచూస్తున్న సమయంలో కొనుగోలు జరగక రైతులు పడుతున్న గోస ప్రభుత్వం పాలిట శాపంగా మారుతుంది. జిల్లాకు చెందిన మంత్రి సీతక్క సొంత నియోజకవర్గంలో ఇటువంటి దుస్థితి రైతులకు రావడం పట్ల విమర్శలు వెల్లిపోతున్నాయి. జిల్లా వ్యాప్తంగా మంత్రి సీతక్కకు అభిమానులు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ రైతు విషయం పరంగా జరుగుతున్న అన్యాయానికి విమర్శలు పాలు కావలసి వస్తుంది. ఏది ఏమైనా మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో రైతులను ఆదుకునేందుకు దృష్టి సాధించాలని, కటింగ్ లేకుండా కొనుగోలు జరిగేలా చూడాలని జిల్లా రైతాంగం మంత్రి సీతక్కను, జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్ ను వేడుకుంటున్నారు.




## జైలు నుండి బయటకు వచ్చే దొంగలపై నిఘా పెట్టాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



హనుమకొండ సూర్య ప్రతినిధి ,ఏప్రిల్ 29, మేజర్ న్యూస్ సూర్య: దొంగతనాలను కట్టడి చేసేందుకు చోరీ కేసుల్లో శిక్ష అనుభవించి జైలునుండి బయటకు వచ్చే దొంగలపై నిఘా పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులకు పిలుపు నిచ్చారు. మార్చి నెల కు సంబంధించి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ కు చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న కేసులను సమీక్ష జరిపడంతో పాటు పెండింగ్కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోని, కేసుల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్ పిలిపించడమే కాకుండా, అధికారులు రౌడీ షీటర్లను వ్యక్తిగతం కలుసుకోవడం లేదా పరిసరాల్లో ఉండే వారి నుండి రౌడీ షీటర్ ప్రస్తుత స్థితిగతులను అరా తీయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో సిసి కెమెరాలు కీలకంగా నిలుస్తున్నాయని ఇందుకు గాను పోలీస్ స్టేషన్ పరిధిలో కెమెరా పనితీరుపై అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని, కొత్త సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ ల్లో పని చేసే మహిళా సిబ్బందితో అన్ని రకాల విధుల్లో రాణించే విధంగా వారిని ప్రోత్సహించడంతో పాటు మహిళా సిబ్బందిలో స్టేషన్ అధికారులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని. జాతీయస్థాయిలో గుర్తింపు, అవార్డులు తీసుకొచ్చే విధంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ ఉండాలని సూచించారు. రేయి పగలు ప్రజల కోసం పనిచేయాల్సి ఉంటుందని అన్నారు. పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చే పోలీసు అధికారులకు రివార్డులు అవార్డులు ఉంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. సమావేశంలో డీసీపీలు రాజమహేంద్రనాయక్, అంకిత్కుమార్, జనార్దన్, జనగామ ఏఎస్పీ చైతన్య, ఏ.ఎస్పీ మనాన్భట్, అదనపు డిసిపిలు రవి, సురేష్కుమార్తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణే ప్రజారక్షణ



### భారత రాజ్యాంగ పరిరక్షణ - మన అందరి బాధ్యత

### పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి

తొర్రూర్ ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : భారత రాజ్యాంగ రక్షణ ప్రజా రక్షణ అని పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు మంగళవారం తొర్రురు మండలం కర్కాల గ్రామం నుండి హరిపిరాల గ్రామం వరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ సన్నాహ సమావేశం ఏర్పాటుచేసి, పాదయాత్ర కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశ్విని రెడ్డి , పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరంపాదయాత్ర కర్కాల గ్రామంలో కొనసాగగా, ప్రజలు, మహిళలు కోలాట నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. కిలోమీటర్ల మేర సాగిన ఈ పాదయాత్ర భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం, దేశాన్ని పరిరక్షించుకుందాం అనే నినాదాలతో విజయవంతంగా ముగిసింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ అమలుకు 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా 'జై బాపు, జై భీమ్' కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.



చేతిలో గాంధీ, అంబేద్కర్ చిత్ర పటం పట్టుకొని పాదయాత్రలో పాల్గొన్న ప్రజలందరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని, దానిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఎస్సై, ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయ్ పాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, గంజి ప్రసాద్ రెడ్డి, చెవిటి సధాకర్, అరిపిరాల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు, గద్దల పరుశురాం గంజి దేవేందర్ రెడ్డి ,కృష్ణ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, బ్లాక్ మండల నాయకులు, స్థానిక ప్రజలు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలి

### ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఓపీ సేవలను మరింతగా పెంచాలి

### సఖి కేంద్రం ఫిర్యాదుల పట్ల వెంటనే స్పందించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్ సూర్య: ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలని, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఓపీ సేవలను మరింతగా పెంచాలని, సఖి కేంద్రం సహాయక నంబర్ కు వచ్చే ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మంగళవారం, జిల్లాలోని వెంకిర్యాల, గానుగుపహాడ్ గ్రామాల పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్ లను తనిఖీ చేసి, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా, రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజూ పరిశీలిస్తున్నారా, సకాలంలో ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారా, అలాగే కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం కుప్పల గురించి పలు వివరాలను కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసు కున్నారు. ఈ క్రమంలో వారు స్పందిస్తూ ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేస్తున్నామని, కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని కూడా ప్రతిరోజూ పరిశీలించి, కావాల్సిన తేమ శాతానికి రాగానే కాంటా పూర్తిచేసి మిల్లులకు తరలిస్తున్నామని కేంద్ర నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు.ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని కేంద్ర నిర్వాహకులను హెచ్చరించారు. తాలు లేకుండా సరిచూసుకోవాలని, తేదీ, రైతు పేరు, ఫోన్ నంబర్, ధాన్యం కొనుగోళ్ళ పూర్తి వివరాలతో రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయాలని, తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు పూర్తిచేసి, అదే రోజు సంబంధిత మిల్లులకు తరలించాలని తెలిపా. కేంద్రాల్లో ఎక్కువ రోజుల వరకు నిల్వ చేయకూడదని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం గానుగుపహాడ్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని కలెక్టర్‌ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని సిబ్బందికి సంబంధించిన హాజరు రిజిస్టర్ లను పరిశీలించి, తగు సూచనలు చేశారు. ప్రతి రోజూ విధులకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని





స్పష్టం చేశారు. ఆరోగ్య ఉప కేంద్రానికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఉప కేంద్రంలో ఉన్న ఔషధాల గడువు తేదీని పరిశీలించి, సరిపడా మందుల నిల్వలు ఉండేలా చూసుకోవాలని సూచించారు.తదనంతరం జిల్లాలోని వడ్లకొండ రోడ్డు నందు గల సఖి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, పరిశీలించారు. సంబంధిత రికార్డులను తనిఖీ చేసి, స్టాఫ్ రూం, కౌన్సెలింగ్ గదులను తనిఖీ చేశారు. అలాగే మహిళలకు అందిస్తోన్న సేవల గురించి ఆరా తీశారు. ఇప్పటివరకు వచ్చిన ఎన్ని ఫిర్యాదులకు పరిష్కారం చూపించారని, బాల్య వివాహాల నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలపై వివరాలను అడిగి తెలుసు కున్నారు. గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ హుస్సేన్, డీటీ సీఎస్ శ్రీనివాస్, సఖి కేంద్రం నిర్వాహకురాలు రేణుక, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలి



## వివిధ పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలి

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగాం అర్బన్ ,ఏప్రిల్ 29, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం పథకం, పింఛన్లు, ఉపాధి హామీ పనులు, స్వచ్ఛ భారత్, జల శక్తి అభియాన్, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలచే పెండింగ్ పనులు, జాతీయ ఆరోగ్య మిషన్ ఉప కేంద్రాల పనులపై సంబంధిత జిల్లా అధికారులు, ఎంపిడిఓలు, ఎంఈఓలు, ఎంపీఓలు, ఏఈలు, డీఈలు, ఈఈలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిరుపేదలకు సొంత ఇళ్లను అందించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల వారీగా ఇందిరమ్మ ఇళ్లకు మొత్తం 1,45,856 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 1,45,417 దరఖాస్తులకు సంబంధించి సర్వే పూర్తయిందని తెలిపారు. పెండింగ్ లో ఉన్న మిగిలిన



వాటి పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి, సత్వరమే పూర్తిచేయాలని పరిశీలన అధికారులను ఆదేశించారు.అలాగే ఏరోజుకు ఆరోజు సర్వే చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్ లో పక్కాగా నమోదు చేయాలని ఎంపిడిఓలకు సూచించారు. ఇందులో భాగంగా అనర్హులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదని, అర్హులను మాత్రమే గుర్తించాలని మండల ప్రత్యేక అధికారులకు వివరించారు.తెలంగాణ ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో అత్యంత కీలకమైన రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించిందని పేర్కొన్నారు. జిల్లాలో ఈ పథకం కింద మొత్తం 27,979 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఇందులో భాగంగా 22,854 దరఖాస్తులకు సంబంధించి ధ్రువపత్రాలను మండల,పురపాలక కార్యాలయాల్లో అందజేసినట్టు తెలిపారు. పెండింగ్ లో గల మిగతా వాటికి సంబంధిత ధ్రువపత్రాలను దరఖాస్తుదారులు ఆయా మండలాల ఎంపిడిఓ,పురపాలక కార్యాలయాల్లో అందజేయాలని వెల్లడించారు. అలాగే దరఖాస్తులను కేటగిరీల వారీగా పరిశీలనను త్వరగా పూర్తిచేసి, సిబిల్ స్కోర్ కోసం బ్యాంకులకు పంపించాలని ఎంపిడిఓలను ఆదేశించారు.అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో గుర్తించిన మౌలిక వసతుల కల్పన పనుల్లో భాగంగా పలు పెండింగ్ పనులను మే 5వ తేదీ లోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎటువంటి నిర్లక్ష్యం తగదని స్పష్టం చేశారు. బడి బాట కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వారి తల్లితండ్రులకు తెలియజేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను ఎక్కువగా పెంచాలని సూచించారు.జాతీయ ఆరోగ్య మిషన్ కింద జిల్లాలో మొత్తం (104) ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయన్నారు. వీటికి సంబంధించి (87) ఉప కేంద్రాల్లో అభివృద్ధి పనులను గుర్తించామని, ఇందులో భాగంగా పెండింగ్ లో గల పునరుద్ధరణ పనులను, స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్ల నిర్మాణ పనులను, జల శక్తి అభియాన్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే దీని కింద నీటి నిర్వహణ, సంరక్షణ కొరకు వివిధ పనులను గుర్తించి, నివేదికను సమర్పించాలని ఆదేశించారు.ఉపాధి హామీ పనుల కింద నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, ఆయా పనుల్లో వేగం పెంచాలని, త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఏపీఎంలు, ఫీల్ అసిస్టెంట్ లు ప్రతి రోజూ నాలుగు గ్రామ పంచాయతీలను ఖచ్చితంగా సందర్శించి, పర్యవేక్షించాలని సూచించారు. పింఛన్ల కింద శాశ్వత వలస పింఛన్లు, మరణించిన వారి పింఛన్ల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. సమీక్ష సమావేశంలో డీఆర్డీఏ వసంత, గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, ఈఈ పీఆర్ శ్రీనివాస రావు, డీఈఓ రమేష్, డీఎంహెచ్ఓ మల్లిఖార్జున్ రావు, ఎల్డీఎం శ్రీధర్, మునిసిపల్ కమిషనర్ లు వెంకటేశ్వర్లు, ఈడీ ఎస్సీ మాధవీ లత, డీఎస్సీడీఓ విక్రమ్, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మా భూమిని కాపాడండి-మాకు రక్షణ కల్పించండి

## బాధితుడు చింత సమ్మయ్య




స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్) ఏప్రిల్29,మేజర్ న్యూస్ (సూర్య): తాను కొనుగోలు చేసిన భూమిని అమ్మలేదనే అక్కసుతో దౌర్జన్యంగా తన భూమిలో పంటను వేసి, పంటను చల్లా రాజమహేందర్ రెడ్డి అనే వ్యక్తి తీసుకెళ్లి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని జనగామ జిల్లా చిల్పూర్ మండల వెంకటాద్రిపేట గ్రామానికి చెందిన బాధిత రైతు చింత సమ్మయ్య తెలిపారు. వివరాలలోకి వెళితే చింత సమ్మయ్య అదే గ్రామానికి చెందిన గోరంట్ల మల్లేశం వద్ద సర్వే నంబర్ 288/బి,288/ఈ లలో సెప్టెంబర్ 2 వ తేదీ 2024 లో ఎకరానికి 21 లక్ష 50 వేల చొప్పున 2 ఎకరాల 12 గుంటల భూమిని కొనుగోలు చేసి తన కుమారుడు శ్రీనివాస్ పేరుమీద అగ్రిమెంట్ చేసుకుని, జనవరి 2025 లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు.అలాగే గోరంటల లక్ష్మణ్ నుండి సర్వే నంబర్ 288/డి లో ఎకరానికి 21లక్ష 50 వేల చొప్పున 2 ఎకరాల 13 గుంటల భూమిని తన భార్య స్వప్న పేరుమీద కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. తాను కొనుగోలు చేసిన భూమిలో అదే గ్రామానికి చెందిన చల్లా రాజమహేందర్ రెడ్డి బావితో పాటు 20 గుంటల భూమి తనకు అమ్మాలని తమను ఇబ్బందులకు గురి చేశాడని ఆవేదన వ్యక్తం చేశాడు. తాము ససేమిరా అనడంతో సదరు వ్యక్తి సర్వే నెంబర్ 288/ఎఫ్ లో గల గోరంటల వసంత వద్ద ఎకరం భూమి కొనుగోలు చేసి వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. వసంత అమ్మిన భూమిలో కాకుండా తాము కొనుక్కున్న భూమిలో వరి నాటు వేయడంతో అతనిని అడ్డుకున్నామని పేర్కొన్నారు. అతను మీ భూమి అని ఆధారాలు ఏమి ఉన్నాయో తీసుకురండి అని లేకుంటే చంపుతానంటూ తమను బెదిరించాడని ఆరోపించారు. అతను వరి కోసుకుని తీసుకెళ్లేటప్పుడు అడ్డుకుంటే తమను కొట్టడానికి ప్రయత్నించడన్నారు. కావున అతనితో తమకు ప్రాణ హాని ఉన్నదని బాధిత రైతు సమ్మయ్య ఆరోపించారు.

## సమ్మయ్య ఆరోపణలు అవాస్తవం....



చింత సమ్మయ్య తనపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని చల్లా రాజ మహేందర్ రెడ్డి అన్నారు. సమ్మయ్య గోరంటల మల్లేశం,గోరంటల లక్ష్మణ్ వద్ద భూమి కొనుగోలు చేసిన భూమి వేరే తాను గోరంటల వసంత వద్ద కొనుగోలు చేసిన భూమి వేరేనని అన్నారు. ఎవరి హద్దులు వాళ్ళకు ఉన్నాయని ఎవరి రిజిస్ట్రేషన్ పేపర్లు వారికి ఉన్నాయని తెలిపారు.తాను భూమిని సాగు చేసే సమయంలో వసంత ప్రత్యక్షంగా ఉన్నారన్నారు .కొంత మంది తనను రాజకీయంగా దెబ్బతీయడానికి సమ్మయ్య చేత అసత్యపు ఆరోపణలు చేయిస్తున్నారని అన్నారు.ఆరోపణలు అవాస్తవమని తనవద్ద రిజిస్ట్రేషన్ పేపర్లు ఉన్నాయని అదే వ్యవసాయ భూమి వద్ద మీడియా సమక్షంలో, గ్రామస్తుల అందరి సమక్షంలో హద్దులు చూపించడానికి తాను సిద్ధంగా ఉన్నానని చల్లా మహేందర్ రెడ్డి అన్నారు.

# గోశాల లో అవీనీతి కి పాల్పడ్డ వ్యక్తులపై కేసు నమోదు



తొర్రూర్ ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు పట్టణంలో పద హారేళ్ళ క్రితం గోవుల సంరక్షణ ,పోషణ నిమిత్తం శ్రీ గోపాల గోవర్ధన గోసంరక్షణ శాల ఏర్పాటు చేశామని, గత పన్నెండు సంవత్సరాల పాటు గోశాలకు సంబంధించిన అకౌంట్స్, రశీదులు ,డబ్బులు, మూలధనాన్ని గోశాల మాజీ అధ్యక్షులు చలువాది సత్యనారాయణ, మరొక మాజీ అధ్యక్షుడు పెరుమాండ్ల చక్రపాణి, మాజీ ప్రధాన కార్యదర్శి మచ్చ సోమయ్య,మాజీ కోశాధికారి మచ్చ సురేష్ మరియు వారి అనుచరులు అవినీతికి పాల్పడి సుమారు యాభై లక్షల కు పైగా స్వాహా చేశారని దీనిపై గత మూడున్నర ఏళ్ళుగా పోరాటం చేశామని,ఆ పోరాటం ఫలించి వారిపై తొర్రూరు పోలీసు స్టేషన్ లో 318(4),127(2),292,ట/ఠీ3(5)బ్రూఖీ ప్రకారం కేసు నమోదు అయింది అని గోశాల వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుమ్మడవెళ్ళి శ్రీనివాస్ తెలిపారు.ఈరోజు తొర్రూరు పట్టణంలో స్థానిక గెస్ట్ హౌస్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొర్రూరు గోశాల లో గోవుల వ్యథ చూడలేక ఎన్నోసార్లు కార్యవర్గం ద్రుష్టికి తీసుకెళితే తనపై భౌతిక ధాడులకు దిగారని, నానారకాల బూతులు తిడుతూ భయభ్రాంతులకు గురిచేశారని, పన్నెండు సంవత్సరాల క్రితం అప్పగించిన డెబ్బై ఐదు ఆవుల సంతతిని ఎప్పటికప్పుడు అమ్ముకొని, పోలీసు వారు స్వాదీన పరుచుకుని గోశాలకు అప్పగించిన 517ఆవులను కూడా అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు అని,ఈ విషయాన్ని పలుమార్లు అధికారులను సంప్రదించగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు అని,ఇంకా విస్తు పోయే నిజం ఏంటంటే తొర్రూరు లోని కంఠాయపాలెం రోడ్డు నందు ఫేక్ గోశాల ను పై గోశాల సభ్యుడొకరు రిజిస్టర్ చేసి దాని పేరు మీద డబ్బులు వసూలు చేసుకొని ఈ గోశాలకు పోలీసు వారు అప్పగించిన 40 ఎద్దులను అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు అని తెలిపారు.ఇప్పటికైనా ఎవరైనా గోశాలలను పెట్టి హింధువులను మోసగిస్తూ,గోవులను హింసించే వారిని తప్పనిసరిగా చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# భద్రకాళి చెరువు పూడికతీత పనులు మరింత వేగవంతంగా సాగాలి



**సాగునీటి పారుదల శాఖ అధికారులకు ప్రభుత్వ స్థలాల జాబితాను వెంటనే అందజేయాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని డంపింగ్ చేసే ప్రభుత్వ స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద**

**అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో సమీక్షించిన కలెక్టర్లు**






హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్ సూర్య: నగరంలోని భద్రకాళి చెరువు పూడికతీత పనులు మరింత వేగవంతంగా సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని డంపింగ్ చేయడానికి ప్రతిపాదిత ప్రభుత్వ స్థలాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, రెవెన్యూ, సాగు నీటిపారుదల, కుడా, ఇతర శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పూడికతీత పనులకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించి వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. సోమవారం హైదరాబాద్ లోని జల సౌధలో భద్రకాళి చెరువు పూడికతీత పనులపై రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాకు చెందిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, సాగునీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన విషయం విధితమే. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు హనుమకొండ,వరంగల్ జిల్లాల కలెక్టర్లు, జి డబ్ల్యు ఎం సి కమిషనర్, సాగునీటి పారుదల, రెవెన్యూ, కుడా అధికారులతో కలిసి భద్రకాళి చెరువు పూడికతీత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పూడికతీత మట్టిని డంపింగ్ చేసేందుకు ప్రతిపాదిత డంపింగ్ స్థలాలను కలెక్టర్లు అధికారులు పరిశీలించారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేయడంపై సంబంధిత శాఖల అధికారులతో ఇరు జిల్లాల కలెక్టర్లు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత పనుల్లో భాగంగా బ్లాకుల వారీగా మట్టిని తీసి బయటకు పంపించాలన్నారు. గడువులోగా పూడికతీత మట్టి తరలింపునకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. చెరువు మట్టిని డంపింగ్ చేసేందుకు నగరం చుట్టుపక్కల ఉన్న అనువైన స్థలాల జాబితాను రెవెన్యూ అధికారులు వెంటనే సాగునీటి పారుదల శాఖ అధికారులకు అందజేయాలన్నారు. ప్రతిపాదిత ప్రభుత్వ స్థలాల్లో చెరువు పూడికతీత మట్టిని డంపింగ్ చేయాలన్నారు. జూన్ 15వ తేదీ నాటికి చెరువు పూడికతీత పనులు ఆఖరి గడువుగా ఉన్నందున, గడువులోగా పూడికతీతం మట్టి తరలింపు ప్రక్రియ మరింత వేగవంతంగా సాగాలన్నారు. దీనిపై సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో గడువులోగా భద్రకాళి చెరువు మట్టి పూడికతీత పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తమ పొలాల్లోకి చెరువు మట్టిని తీసుకెళ్లేందుకు ఆసక్తి ఉన్న రైతులు సాగునీటి పారుదల శాఖ అధికారులను సంప్రదించాలన్నారు. సమావేశంలో హనుమకొండ,వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్ సత్యపాల్ రెడ్డి, సాగునీటి పారుదల శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ శంకర్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్, ద్వారా గ్రామీణ, విద్యా సంస్థలలో, మరుగుదొడ్లు నిర్మించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ సూర్య: స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్, ద్వారా గ్రామీణ, విద్యా సంస్థలలో, మరుగుదొడ్లు నిర్మించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో ₹అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ గ్రామీణ మిషన్ ద్వారా మంజూరైన పథకాలను గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం స్వచ్ఛత సంరక్షణ పారిశుద్ధ్యం పరిశుభ్రత పాటించడం శ్రేష్ఠ భారత్ మిషన్ ద్వారా గ్రామీణ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, రైతు వేదికలు, గ్రామ పంచాయతీ భవనాలలో, జనసంచారం అధికంగా ఉన్న ప్రదేశాలలో వారి సౌకర్యార్థం స్త్రీ, పురుషులకు వేరువేరుగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు.గ్రామాలు పట్టణాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం నీరు నిలవకుండా చర్యలు తీసుకోవడం,డంపింగ్ యార్డ్ నిర్వహణ, వ్యక్తి గత మరుగుదొడ్లు, కమ్యూనిటీ మరుగుదొడ్లు, నిర్మించాలని తెలిపారు. ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని సూచించారు,జిల్లాకు కేటాయించిన స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డి ఏ ఓ విజయనిర్మల, డిఇఓ రవీందర్ రెడ్డి, డిపిఓ హరిప్రసాద్, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశి రామ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవి, డి డి గ్రౌండ్ వాటర్ సురేష్, స్వచ్ఛ భారత్ ఎస్బిఎంలు శ్రీమాన్, రవికుమార్, మిషన్ భగీరథ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



**ఉదారత చాటుకున్న మంత్రి పొంగులేటి**

**బాలిక చదువుకు ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి**



వరంగల్ , ఏప్రిల్ 29, మేజర్ న్యూస్ సూర్య: మంత్రి పొంగులేటి బాలిక చదువుకు ఆర్థిక సహాయం అందజేసి ఉదారత చాటుకున్నారు వరంగల్ నగరంలోని నాని గార్డెన్స్ లో భూభారతి చట్టం-2025 అవగాహన కార్యక్రమంలో పాల్గొనడానికి వేదిక వద్దకు చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్కడే ఒక వృద్ధురాలు కాగితం చేతిలో పట్టుకొని దీన స్థితి లో ఏదో అవసరం కోసం వేచి చూస్తున్నట్లుగా ఉండడాన్ని గమనించారు. మంత్రి స్వయంగా వేదిక పై నుండి నిలబడి ఆ వృద్ధురాలిని వేదిక మీదకు ఆప్యాయం గా పిలిచి ఇక్కడికి ఎందుకు వచ్చావు అమ్మా.. అని సమస్యను గురించి ఆరా తీశారు. ఆ వృద్ధురాలు బదులిస్తూ తన పేరు వేల్పుల ఊర్మిళ అని 41 వ డివిజన్ శంభునిపేటలో తన నివాసమని, తన మనవరాలు వేల్పుల లిటి ఇటీవల 4 వ తరగతి పూర్తి చేసుకుని సెయింట్ గాబ్రియల్ పాఠశాలలో 5 వ తరగతి లో ప్రవేశానికి పరీక్ష రాసి సీటు సాధించినట్లు తెలిపింది.కానీ లిటి తల్లిదండ్రులు మనస్పర్థల వల్ల వేరు గా ఉంటున్నారనీ, తన మనవరాలికి సీటు దక్కినప్పటికిని చదివించే స్తోమత తనకు లేదని మంత్రి వద్ద వాపోగా, వెంటనే స్పందించిన మంత్రి చదువు కోవడానికి అయ్యే వ్యయాన్ని భరిస్తానని ప్రకటించారు. మంత్రి చూపిన ప్రోత్సాహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ముదిరాజ్ లను బీసీ డీ నుండి బీసీ ఏ కి మార్చాలి

### ముదిరాజ్ కార్పొరేషన్ కు రూ.వెయ్యి కోట్లు నిధులు కేటాయించాలి

### ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు దారం యువరాజు

### ముగిసిన ముదిరాజ్ ఆత్మ గౌరవ పాదయాత్ర

### ఆత్మ గౌరవ పాదయాత్రకి సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రడం భరత్

గీసుగొండ ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ (సూర్య): ముదిరాజ్ లను బీసీ డీ నుండి బీసీ ఏ కి మార్చాలని, ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు దారం యువరాజు ముదిరాజ్ డిమాండ్ చేశారు.ముదిరాజ్ ల సమస్యలపై గిర్నిబావి నుండి మచ్చాపూర్ గ్రామం వరకు11రోజులుగా చేస్తున్న పాదయాత్ర మచ్చాపూర్ గ్రామంలో ముగిసింది.అనంతరం దారం యువరాజు ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ కార్పొరేషన్ కి సంవత్సరానికి 1000 కోట్లు





నిధులు కేటాయించాలి అని 75 % సబ్సిడీ సంక్షేమ పథకాలు చేపట్టాలని అన్నారు.ముదిరాజ్ మత్స్యకారుల మీద దాడులకు పాల్పడుతున్న వారి మీద చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలన్నారు.రాబోయే స్థానిక ఎన్నికలలో ముదిరాజ్ లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ముదిరాజ్ లకు టికెట్స్ కేటాయించాలని,50 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్క ముదిరాజ్ పించన్ ఇవ్వాలిని డిమాండ్ చేశారు.అదేవిధంగా గా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్క ముదిరాజ్ కి చెరువు శిఖంతో సంబంధం లేకుండా సభ్యత్వం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.

**పాదయాత్రకు రడం భరత్ సంఘీభావం**

ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు దారం యువరాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర మంగళవారం గీసుగొండ మండలానికి చేరింది.ముదిరాజ్ ల ఆత్మ గౌరవ పాదయాత్ర కి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రడం భరత్ సంఘీబావం తెలిపారు.అనంతరం రడం భరత్ మాట్లాడుతూ ముదిరాజ్ ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషిచేస్తానన్నారు. ముదిరాజ్ లను బీసీ డీ నుండి బీసీ ఏకి మారుస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటుందన్నారు. పాదయాత్రకు మచ్చాపూర్ ముదిరాజ్ సంఘం కుల పెద్దమనిషి లక్క రాములు, సంఘనేని సాంబయ్య,మత్స్య శాఖ అధ్యక్షుడు కంబాల కోటి,ఉపాధ్యక్షుడు బొల్లి ప్రభాకర్, కార్యదర్శి లవకుమార్, చంద్రమౌళి,రామచందర్,ఐలెంధర్, సంగినేని క్రిష్ణ,లక్క సరోజన, కుమారస్వామి ,సుధాకర్, మల్లయ్య, సాంబమూర్తి,కర్ణాకర్ స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు.కార్యక్రమంలో ఊకల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కొత్తగట్టు కోటేశ్వర్, బోనాల కొమురయ్య, బోనాల అశోక్, నకినబోయిన నాగరాజు, మండల సదానందం,బోనాల ఎల్లయ్య పాల్గొన్నారు.

---

## గీసుగొండలో ఉచితంగా మజ్జిగ పంపిణీ



గీసుగొండ ఏప్రిల్29 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలో పెగళ్ళపాటి గీత – లక్ష్మీనారాయణ దంపతుల ఆర్ధిక సౌజన్యంతో గీసుకొండ సోషల్ సర్వీస్ టీం ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక యూనియన్ బ్యాంక్ మేనేజర్ విజయ్ ముఖ్య అతిథిగా హాజరై మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మజ్జిగ దాత రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ సేవా కార్యక్రమాలు తమ బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాలు చేసే ప్రతి ఒక్కరికీ గర్వకారణం అని,వారి సేవలు తమలాంటి వారికి ఆదర్శనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గీసుకొండ సోషల్ సర్వీస్ టీం సభ్యులు కర్ణకంటి రాంమూర్తి,ముల్క సత్యనారాయణ, రామా కుమారస్వామి,ముల్క ప్రసాద్ వాజపేయి,వటుకుల రవికుమార్, యాదగిరి కుమారస్వామి, పసుల దేవేందర్,కోతి శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ జిల్లాలో క్యాన్సర్ కేర్ సెంటర్

### డీఎంహెచ్వో డాక్టర్ గోపాల్ రావు

ములుగు రూరల్, ఏప్రిల్ 29 ( మేజర్ న్యూస్ సూర్య) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ జిల్లా కేంద్రంలో క్యాన్సర్ కేర్ సెంటర్ ను ఏర్పాటు చేసి క్యాన్సర్ బాధితులకు కీమో థెరపీ, రేడియో థెరపీలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని, జిల్లా ప్రజలకు త్వరలో అందుబాటులోకి వస్తాయని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎన్.గోపాల్ రావు తెలిపారు. మంగళవారం ములుగులోని ఆర్అండ్బీ అతిథి గృహంలో జిల్లాలోనీ పీహెచ్ఈసీ వైద్యాధికారులు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, ఆర్బీఎస్కే వైద్యులు, సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలకు అసంక్రమిక వ్యాధులపై ఒక రోజు శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్వో మాట్లాడుతూ.. అసంక్రమిక వ్యాధులైన మధుమేహం, గుండె జబ్బులు, పక్షవాతాము, క్యాన్సర్, కిడ్నీ సంబంధిత దీర్ఘకాలిక వ్యాధులు త్వరగా లక్షణాలు చూపించకుండా, 65శాతం మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. ఇలాంటి దీర్ఘకాలిక అసంక్రమిక వ్యాధులు ఉన్నవారిని ముందుగానే గుర్తించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం మే 1 నుంచి 2026 మార్చి 30వరకు 4వ విడత స్క్రీనింగ్ పరీక్షలు చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ప్రతీ వైద్యాధికారి క్షేత్రస్థాయిలో ఈ స్క్రీనింగ్ ప్రాముఖ్యత గురించి అవగాహన






కార్యక్రమాలు చేయాలని, ప్రజాప్రతినిధులు, నాయకులు, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రెటరీ లు ఈ కార్యక్రమంలో పాలుపంచుకునే విధంగా చూడాలన్నారు. పీహెచ్సీలోని ఆశాలు, ఏఎన్ఎంలు ఇంటింటికీ వెళ్లి స్క్రీనింగ్ చేసి వందశాతం లక్ష్యలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిశీలకుడు డాక్టర్ సత్యేంద్రనాథ్, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్, చంద్రకాంత్, శ్రీకాంత్, రణధీర్, డెమో సంపత్, ఎన్సీడీ కోఆర్డినేటర్ వెంకటరెడ్డి , మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ ఎస్ఐగా ఎస్పీ శబరిష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, రివార్డు అందుకున్న అచ్చ కమలాకర్

### అభినందనలు తెలిపిన ములుగు డి.ఎస్.పి రవీందర్

గోవిందరావుపేట, ఏప్రిల్ 29 (మేజర్ న్యూస్ సూర్య) : విధి నిర్వహణలో, నేర పరిశోధనలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన పసర ఎస్సై అచ్చ కమలాకర్ మంగళవారం జిల్లా ఎస్పీ శబరిష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, రివార్డును అందుకున్నారు. గంజాయి నియంత్రణ, దొంగతనాల నియంత్రణ, అక్రమ పశువు రవాణా అడ్డుకోవడం, పిడిఎస్ రైస్ అక్రమంగా తరలించే వారిపై కేసు నమోదు చేయడం తదితర నేరాలను అరికట్టడంలో పసరా ఎస్సై కమలాకర్ అత్యంత ప్రతిభ కనబరచడంతో జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రం, రివార్డు అందజేశారు. కాగా నా విధి నిర్వహణలో సహకరించిన పసర సీఐ గద్ద రవీందర్, పోలీస్ స్టేషన్ సిబ్బందికి ఈ సందర్భంగా ఎస్సై కృతజ్ఞతలు తెలిపారు. కాగా ప్రశంసా పత్రం అందుకున్న ఎస్సైని ములుగు డిఎస్పి రవీందర్ తో పాటు పసరా సీఐ గద్ద రవీందర్ లు అభినందనలు తెలిపారు.

## తాడిచర్ల జిపి కి డిఎంఎఫ్టీ నిధులతో నూతన బోర్



మల్హర్, ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ సూర్య : జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని సిటిపల్లె, ఒడ్డెరపల్లె లో త్రాగు నీటి సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టారు. వేసవి దృష్ట్యా భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో గతంలో ఉన్న బోరు మోటర్ పూర్తిగా డ్రై అవడం వల్ల మంగళవారం డిఎంఎఫ్టీ నిధులతో నూతన ఫిల్టర్ వేసి బోర్ మోటర్ బిగించి గ్రామ ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించినట్లు పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కుంట సదానందం, బండి స్వామి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత

# ప్రతి ఒక్కరిపై ఉంది

### కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ




వర్ధన్నపేట మేజర్ న్యూస్ సూర్య ఏప్రిల్ 29: వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామంలో మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తుళ్ళ రవి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, మల్లెపాక సమ్మయ్య, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం అవమానించిందని, రాజ్యాంగ పరిరక్షనే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. మన రాజ్యాంగాన్ని మనం రక్షించుకోవాలని పోరాటం చేయాల్సిన పరిస్థితి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొని వచ్చిందని అన్నారు. ప్రతి గ్రామానికి, ప్రతి వీధికి, ప్రతి ఇంటికి వెళ్లి రాజ్యాంగాన్ని జరుగుతున్న ప్రమాదాన్ని వివరించాలన్నారు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడమే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు మాట్లాడుతూ కుల మతాలను రెచ్చగొడుతూ బిజెపి ప్రభుత్వం పబ్బం గడుపుతుందని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మరియు భారత రాజ్యాంగం పై బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని నల్లబెల్లి గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటికాయల దిలీప్ ఇల్లంద మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్, సీనియర్ నాయకులు బిర్రు చంద్రయ్య, జక్కి గోపాల్, బిర్రు భాస్కర్, వెంకన్న, శ్రీపాది శీను, మహమ్మద్ జాఫర్, సంపత్ రెడ్డి, గిరగోని యాదగిరి, గుండేటి శివాజీ, బిర్రు సురేష్ , బిర్రు రమేష్, పరశరాములు ,బిర్రు అరుణ్, ఆరెల్లి నాగరాజు, నూనె హరీష్, పురుగుజ వినీత్, తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను అండగా ఉంటా

### నియోజక వర్గ ఇంచార్జీ ఝాన్సీ రెడ్డి

రాయపర్తి, ఏప్రిల్ 29(మేజర్ న్యూస్ సూర్య):మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజక వర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని సూర్య తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశ్యా నాయక్, పన్యా నాయక్ తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కోక్య నాయక్ ఆనారోగ్యంతో మరణించగా వారి పార్థీవ దేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండా కృష్ణరెడ్డి,మాచర్ల ప్రభాకర్,రెంటాల గోవర్ధన్ రెడ్డి,నంగునూరి అశోక్, కాంచనపల్లి వనజారాణి ఓరుగంటి వెంకన్న ఉల్లెంగుల నర్సయ్య,మునావత్ మంజ్యా నాయక్,రామా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం జరిగేలా పోలీసులు వ్యవహరించాలి

### నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి

ములుగు, సూర్యా ప్రతినిధి ఏప్రిల్ 29 (మేజర్ న్యూస్):పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పోలీసుల వ్యవహార శైలి ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ జిల్లా పోలీసు యంత్రానికి సూచించారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ



డా.శబరిష్.పి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ ల వారీగా ఆరా తీసి, కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు, వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలి అని ఆదేశించారు. పాత కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం వేసవికాలం అయినందున ప్రజలు సెలవులపై వెళ్లే సమయంలో దొంగతనాలు జరిగే ఆస్కారం ఎక్కువగా ఉన్నందున, సురక్షితమైన చర్యలు తీసుకొనే విధంగా ప్రజలలో అవగాహన తీసుకురావాలని సూచించారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రజలలో అవగాహన తీసుకొని వచ్చి కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. యువత ఆన్లైన్ బెట్టింగ్ వలలో పడి మోసపోకుండా పోలీస్ స్టేషన్ ల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్ ని ప్రోత్సహిస్తే వల్ల పైన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలనీ ఆదేశాలు జారి చేశారు. యువత, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ క్రైమ్ నేరాలపై ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి



శివం ఉపాధ్యాయ, ములుగు డీఎస్పీ రవీందర్, డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ శంకర్, సిఐ ఏటూరునాగారం అనుముల శ్రీనివాస్, సిఐ వెంకటాపురం బి కుమార్, సిఐ పస్రా గద్ద రవీందర్, ఎస్ఐ వెంకటాపూర్ సతీష్, ఎస్ఐ పస్రా అచ్చ కమలాకర్, ఎస్ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ ఏటూర్ నాగారం తాజుద్దీన్, ఎస్ఐ మంగపేట టీవీఆర్ సూరి, ఎస్ఐ వాజేడు రాజ్ కుమార్, ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్, ఎస్సై వెంకటాపురం తిరుపతి, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, డిసిఆర్బి ఎస్సై జగదీష్, తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నాలక్ష్యం

**గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి**

**రాజకీయాలకతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు**

**90లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభం**

**మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘనపూర్,ఏప్రిల్29,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే తన లక్ష్యమని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో 90లక్షల రూపాయల ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళ వారం ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ, కంఠమేశ్వర స్వామి బోనాల పండుగ సందర్భంగా ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత అదే గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి హాజరై టాస్ వేసి ఫైనల్ మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి బ్యాట్ పట్టి క్రికెట్ ఆడి క్రీడాకారులలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి, గ్రామాల అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ కలిసి ముందుకు రావాలని సూచించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవడమే మనందరి ఎజెండా అని పిలుపునిచ్చారు. అందుకు వ్యక్తి గత విభేదాలు పక్కన పెట్టి కలిసి రావాలని సూచించారు. ఇప్పగూడెం గ్రామం రాజకీయ చైతన్యం కలిగిన గ్రామం అని గ్రామాభివృద్ధికి



ఎల్లపుడు పెద్ద పీట వేస్తానని అన్నారు. ప్రస్తుతం 90లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించుకున్నామని, అతి త్వరలో మరో కోటి రూపాయల సిసి రోడ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోనే ఇప్పగూడెం పెద్ద గ్రామమని అందుకు అనుగుణంగా నిధుల కేటాయింపు కూడా పెద్దగానే ఉంటుందనన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్ల నిధులు తీసుకువచ్చానని, రానున్న రోజులలో మరిన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలు గర్వపడే విధంగానే తన పని తీరు ఉంటుందని, తాను ఏనాడూ అవినీతికి పాల్పడలేదని, పనులు,



పదవులు, పథకాలు అమ్ముకోలేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16నెలలోనే అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందనిపేర్కొన్నారు. 2లక్షల లోపు పంట రుణాలు ఉన్న 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణాలను ఒక్క ఏడాదిలోనే మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా సన్నాలకు 500 లు బోనస్ అందిస్తున్న మొట్ట మొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని అన్నారు. రాష్ట్రలోని 3కోట్ల 10లక్షల మంది రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,ఎంపీడీఓ విజయశ్రీ, ఎంపీవో నర్సింగరావు,పీఆర్ డీఈ రాజగోపాల్, పంచాయతి కార్యదర్శి లకావత్ సంతోష్, మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గొడుగు రాజయ్య,జిల్లా సీనియర్ నాయకుడు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ఇనుగాల వెంకటేశ్వర రెడ్డి, నాయకులు పల్లె రవీందర్, మంద రాజు,మందపురం ఎల్లగౌడ్,కారోబార్ కోడేపాక శ్రీనివాస్,కంప్యూటర్ ఆపరేటర్ నాగరాజు పాల్గొన్నారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి తగు సూచనలు చేసిన తహసిల్దార్ నాగరాజు

నర్సింహులపేట ఏప్రిల్ 29 సూర్యా మేజర్ న్యూస్. వడ్ల కేంద్రాలను సందర్శించి హమాలీలకు మరియు వడ్ల కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలకు తగు సూచనలు చేసిన తహసిల్దార్ నాగరాజు. మంగళవారం మండలంలోని పెద్దనాగారం స్టేజి మరియు వంటడపల స్టేజి నందుగల పిపిసి సెంటర్లను తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాటా వేసిన వడ్లను త్వరగా షిఫ్టింగ్ చేసే విధంగా చూడాలని సెంటర్ యజమానులకు సూచించారు. అలాగే వడ్ల కొనుగోలు కేంద్రాల సెంటర్లలో వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ పాకెట్లు కూడా అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ సంజీవరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బాలు నాయక్,సంబంధిత ఐకెపి సిసి సొసైటీ సంబంధించిన ఇన్చార్జిలు, రైతులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కోవర్ట్ రాజకీయాలు చేస్తే సహించేది లేదు

**కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్**

రాయపర్తి, ఏప్రిల్ 29(మేజర్ న్యూస్ సూర్య): కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా కోవర్ట్ రాజకీయాలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ బి ఆర్ ఎస్ పార్టీకి కొవర్ట్ గా మారిన తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతి రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలని సూచించారు.తిరుపతి రెడ్డి ఈ స్థాయి లోకి వచ్చాడంటే అది కాంగ్రెస్ పార్టీ,ఇంచార్జీ ఝాన్సీ రెడ్డి పెట్టిన భిక్ష అని గుర్తు చేశారు అమెరికాలో ఉన్నత స్థాయిలో ఉన్న ఝాన్సీ రెడ్డి తన అత్తగారి ఊరైన చర్లపాలెం తో పాటు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చారనీ, అలాంటి వారిపై బి ఆర్ ఎస్ నాయకులు దయాకర్ రావు తన అనుచరులతో కలిసి నీచ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.తాను పుట్టిన చర్లపాలెంలో ఎవ్వరికీ తెలియని తిరుపతిరెడ్డిని కన్నతల్లి వలె ఝాన్సీ రెడ్డి ఆదరించి అక్కున చేర్చుకొని అనతి కాలంలోనే తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించి పాలకుర్తి ప్రజలందరికీ పరిచయం చేసిన సంగతి మరిచిపోయావా అని గుర్తు చేశారు అలాంటి ఝాన్సీ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడడం సరికాదనీ అన్నారు.ప్రజాసేవే పరమావధిగా అహర్నిశలు పాలకుర్తి ప్రజల బాగోగుల కోసం నిద్రాహారాలు మానుకుని పనిచేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి లపై తప్పుడు విమర్శలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని అన్నారు. దయాకర్ రావు ఓటమితో పూట గడవడం లేదని ఝాన్సీ రెడ్డి దగ్గర పీఏగా చేరిన మహేష్ కోవర్ట్ గా మారి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడడంతో అతన్ని ఝాన్సీ రెడ్డి పనిలో నుంచి తీసివేసిందన్నారు దీంతో మహేష్ ఝాన్సీ రెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు ఇప్పటికైనా నీ వక్రబుద్ధి మార్చుకోకుంటే కాంగ్రెస్ సైనికులు నీకు తగిన గుణపాఠం చెబుతారన్నారు ఈ సమావేశంలో లో మండల సీనియర్ నాయకులు మచ్చ నిలయ్య,మండల ఉపాధక్షుడు వల్లపు కుమారస్వామి,మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అఫ్రోజ్,మాజీ మండల యూత్ అధ్యక్షులు ఎండీ మహాముద్,రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్,తీగల సాయిలు,కాందికట్ల యాకయ్య,బన్నా నాయక్,నరసింహుల రాౌమూర్తి,దేదావత్ రామ నాయక్,ఉబ్బని నవీన్,ఎల్లయ్య, కృష్ణాయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఏ రాజకీయ పార్టీకైనా కంసాగత నిర్మాణమే ముఖ్యం

### కాంగ్రెస్ పార్టీ కథ నిర్మాణం చేపట్టడం సంతోషకరం

### మాజీ ఉప ముఖ్యమంత్రి,

### స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జనగామ అర్బన్, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్ సూర్య: ఏ రాజకీయ పార్టీకైనా సంస్థాగత నిర్మాణమే ముఖ్యమని, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టడం చాలా సంతోషకరమైన విషయమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.జనగామ జిల్లా కేంద్రం లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో ఎంపీ చామల్ల కిరణ్ కుమార్ రెడ్డి, పిసిసి పరిశీలకులు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, లింగం యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలంటే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలంటే నాయకుల చుట్టూ తిరిగే వారికీ కాకుండా ప్రజలలో ఉంటూ పార్టీ కోసం పని చేసే వారికీ అవకాశాలు ఇవ్వాలని అన్నారు. పార్టీలోకి ముందు వచ్చామా, వెనక వచ్చామా అన్నది ముఖ్యం కాదని, పది మందిని కదిలించి పది ఓట్లు వేయించే వారే ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో అన్ని రకాలుగా ఉన్నప్పుడే ముందుకు వెళ్ళగలమని తెలిపారు. పార్టీకి నమ్మకంగా పని చేయడంతో పాటు ప్రజల కష్టసుఖలలో పాలు పంచుకోవాలి, పది రూపాయలు ఖర్చు పెట్టగలగాలి అప్పుడే రాజకీయాలలో ముందుకు వెళ్ళగలమని తెలిపారు. నేను ఏ పార్టీలో ఉన్నా నమ్మకంగా పని చేస్తానని వెల్లడించారు. కొంత మంది ఒకే పార్టీలో ఉంటూ స్వంత పార్టీ నాయకుల పైనే ప్రెస్ మీట్లు పెట్టి మరి విమర్శలు చేస్తారని, సోషల్ మీడియాలో వ్యతిరేక పోస్టులు పెడతారు అని అన్నారు. అది మంచి పద్ధతి కాదని సూచించారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ప్రజా మద్దతు బలంగా ఉందని, ఆ మద్దతును కాపాడుకోవాలంటే ప్రజల్లో విశ్వసం కలిగించే వ్యక్తులకు అవకాశాలు ఇవ్వాలని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, చుట్టపు చూపులా వచ్చిపోతే ప్రజలు నమ్మరని అన్నారు. పిసిసి మార్గదర్శల మేరకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 100శాతం నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకే అవకాశాలు దక్కుతాయాన్ని వెల్లడించారు. రాష్ట్రం ఇప్పుడు ఆర్థికపరమైన సవాళ్లను ఎదుర్కొంటుందని, ఇప్పటికే స్తోమతకు మించి కేసీఆర్ అప్పులు చేశాడని అన్నారు. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆరఎస్, బీజేపీ పార్టీలు తీవ్రమైన దాడి చేస్తున్నాయని దాన్ని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంతా ఒక్కటే అనే నినాదంతో ముందుకు వెళ్లాలని అప్పుడే ప్రత్యర్థిని దెబ్బకోట్టగలమని పేర్కొన్నారు. రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే మన లక్ష్యమని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, పిసిసి ప్రధాన కార్యదర్శి లకావత్ దన్వంతి, పిసిసి నాయకులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మండల స్థాయి నాయకులు, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఆయిల్ ఫామ్ సాగుతో రైతుకు అధిక దిగుబడి

### సైంటిస్ట్ రాజశేఖర్ రెడ్డి

### గోవిందరావుపేట తాడ్వాయి మండలాల్లో

### అవగాహన సదస్సులు





గోవిందరావుపేట ఏప్రిల్29 (మేజర్ న్యూస్ సూర్య) : ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు అధిగ దిగుబడి సాధించవచ్చునని ఆయిల్ ఫెడ్ సంస్థ సైంటిస్ట్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన అనంతరెడ్డి పామాయిల్ తోటలో స్థానిక ఉద్యానవన శాఖ అధికారి శ్రీకాంత్, కే.ఎన్. బయోసైన్సెస్ మేనేజర్ హేమంత్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ క్షేత్ర ప్రదర్శనకు ఆయిల్ పెడ్ సంస్థ సైంటిస్ట్ రాజశేఖర్ రెడ్డి హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. వేరు వ్యవస్థ, చెట్టు ఏపుగా ఎదిగేందుకు చేయవలసిన సాగు విధానం రైతులకు వివరించారు. ప్రారంభ దశలో వచ్చేటువంటి మగా, ఆడ గెలలను తొలగించాలన్నారు. తద్వారా మొక్క దృఢంగా తయారయ్యేందుకు ఉపయోగపడుతుంది అన్నారు. ఆయిల్ ఫామ్ లో పరపరాగ సంపర్కం గాలి, కీటకాల ద్వారా జరుగుతుందని రైతులకు వివరించారు. పూర్తిస్థాయి ఫలదీకరణం కీటకాల ద్వారానే జరుగుతుందన్నారు. ప్రతి రెండున్నర ఎకరాలకు సంబంధిత కీటకాలను వదలాన్నారు. రైతు సాగులో ఖర్చు తగ్గించు కునేందుకు పెర్టిగేషన్ విధానం పాటించాలని, తద్వారా అధిక దిగుబడి సాధ్యమవుతుందని తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ రైతులు గతంలో కంటే ప్రస్తుతం ఆయిల్ ఫాం సాగుకు ఆసక్తి చూపుతున్నారని, జిల్లాలో కేఎన్ బయో సైన్స్ కంపెనీ ఉత్సాహభరితంగా పనిచేయడమే ఇందుకు కారణమన్నారు. అనంతరం తాడ్వాయి మండలం ఊరటం గ్రామపంచాయతీ ఆవరణలో స్థానిక రైతులకు ఆయిల్ ఫామ్ సాగు విధానంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించి సద్వినియోగపరచుకోవాలని, మున్ముందు సీడ్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు జరుగుతుందన్నారు. కీటకాలు క్షేత్రాలలో వదిలేందుకు వాతావరణం అనుకూలంగా లేదని రైతులు వేచి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి నవీన్, స్థానిక కంపెనీ ప్రతినిధి లింగాల సురేష్, అనిరుద్ రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఫోటోథెరపీ సేవలు





కమలాపూర్ ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ సూర్య :- హనుమకొండ జిల్లా కమలాపూర్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఫోటోథెరపీ సేవలను అందుబాటలోకి తీసుకువచ్చినట్లు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. శిశువు జన్మించిన 7వ రోజు నుండి 21 రోజుల మధ్య సమయంలో పుట్టిన పసి పాప శరీర అవయవ వాతావరణ మార్పుల కారణం గా శిశువుకు పసుకలు (నియోనాటల్ జాండిస్ )అయ్యే అవకాశం ఉంటుందని అలాంటి శిశువుకి ఫోటోథెరపీ చేపించడం ద్వారా పసుకలు తగ్గిపోతాయి అని తెలిపారు. సింగల్ సర్ఫేస్ ఫోటో థెరపీ ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి మరింత అభివృద్ధి కోసం మాజీ ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత పోషించాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు యూనిఫామ్స్ త్వరగా అందించాలి ఏపిఎం దేవానంద్



భీమదేవరపల్లి, ఏప్రిల్ 29(మేజర్ న్యూస్ సూర్య):ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బాల బాలికలకు యూనిఫామ్స్ త్వరగా అందించాలని ఏపిఎం దేవానంద్ అన్నారు. మంగళవారం మండలంలోని భరతమాత మండల సమాఖ్య కార్యాలయంలో డ్వాక్రా గ్రూప్ మహిళా సభ్యులకు స్కూల్ యూనిఫామ్ కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ..భరతమాత మండల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ అందజేస్తున్నామన్నారు. మండలంలోని 40 పాఠశాలలు, 3361 మంది విద్యార్థులకు యూనిఫామ్స్ సమాఖ్య ద్వారా ఇవ్వనున్నట్లు తెలిపారు. జూన్ 12 వరకు విద్యార్థులకు యూనిఫామ్ లు కుట్టి అందించేందుకు సహకరించాలని మహిళలకు సూచించారు. దుస్తుల తయారీలో నాణ్యతను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భరతమాత మండల సమాఖ్య అధ్యక్షురాలు షబానా, సీసీలు మాడుగుల నాగమణి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మే డే ను జయప్రదం చేయండి

### బి కే యం యు జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు



హనుమకొండ, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్ సూర్య,అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే1న మేడేను ఊరూర వాడవాడల అరుణ పతాకాలు ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని, శ్రామిక హక్కుల పరిరక్షణ కోసం పోరాడేందుకు ప్రతిన బూనాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. 139 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో 8గంటల పని దినం కోసం కార్మికులు జరిపిన పోరాటంలో రక్త తర్పణ చేసి అసువులు బాసిన అమరవీరుల త్యాగంతో స్ఫూర్తితో ప్రపంచ వ్యాప్తంగా మరియు మనదేశంలో కార్మిక వర్గంఅనేక పోరాటాలుచేసిఎన్నెన్నోహక్కులనుసాధించిందన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను నేటి పాలకులు కాల రాస్తున్నారని, పెట్టుబడిదారీ దోపిడీ వర్గాలకు ఊడిగం చేస్తూ కార్మిక చట్టాలను రద్దు చేయడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రయోజనాలకు భంగం కలిగించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. ఆహారధాన్యాలతో పాటు సకల సంపదలను సృష్టిస్తున్న శ్రమ జీవులకు సంపదలో న్యాయమైన వాటా రావడం లేదని,కష్టపడి సంపద సృష్టించేదొకరు,ఏకష్టం చేయకుండా ఇతరుల శ్రమను దోచుకు తినే వారు మరొకరు అని అన్నారు.ఈ విధానం ఇంకెంతకాలమో కొనసాగ దన్నారు . వ్యవసాయ కార్మికులు పేదరైతులు చేనేత గీత మత్స్య తదితర కష్టజీవులైన శ్రామికులు,సంఘటిత ,అసంఘటిత రంగ కార్మికులు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాల పెంపుదల, పని భద్రత ,కార్మికుల సంక్షేమం,అభివృద్ధికోసం,సమస్యలపరిష్కారం కోసం, దోపిడీ వ్యవస్థను అంతం చేసి ఒక మనిషి మరొక మనిషిని దోపిడీ చేయుటకు వీలు లేని సమ సమాజ నిర్మాణం కోసం పోరాడేందుకు మే డే దినోత్సవం సందర్భంగా సకల శ్రామిక జనావళి దీక్ష బూనాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

# నడికుడ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దేవేందర్ గౌడ్ పై దాడి

### దేవేందర్ గౌడ్ కు తీవ్ర గాయాలు ఆస్పత్రికి తరలింపు.. దాడి చేసిన నలుగురు పై కేసు నమోదు..



నడి కూడ ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ సూర్య: నడి కూడ మండలం నర్సక్క పల్లి గ్రామ వాస్తవ్యులు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ పై అదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు రాత్రి 11 గంటల సమయంలో దాడి చేసి హత్య ప్రయత్నం చేయడం జరిగింది. అని దేవేందర్ గౌడ్ వారి భార్య బుర్ర దీప సోమవారం రాత్రి పరకాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది . వివరాల్లోకి వెళితే 28వ తేదీ సోమవారం రాత్రి ఎమ్మెల్యే ప్రోగ్రాం నడికుడ మండల కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో పాల్గొని తిరిగి నడికుడ నుండి పరకాలకు ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో నర్సక్క పల్లి గ్రామ శివారులోని రైస్ మిల్ వద్ద కాపుగాసిన నలుగురు నాగుర్ల శ్రీనివాస్, నాగుర్ల వెంకటేష్, నాగుర్ల నాగేష్, లోనె వెంకటేష్ ద్విచక్ర వాహనాన్ని ఆపి దేవేందర్ గౌడ్ పై దాడి చేసి పిడిగుద్దులు గుద్దుతూ హత్య ప్రయత్నం చేయడం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. బుర్ర దేవేందర్ గౌడ్ పై దాడి చేస్తున్న క్రమంలో దెబ్బలు తట్టుకోలేక అరుపులు వేయగా చుట్టుపక్కల ఉన్న కోడెపాక అయిలయ్య, బుర్ర సురేందర్, తలగంపల రాజు సంఘటన స్థలానికి చేరుకొని రక్తస్రావంలో పడిపోయిన బుర్ర దేవేందర్ గౌడ్ ను పరకాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రస్తుత ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడం జరిగింది . ఆ నలుగురి వలన నా భర్తకు ప్రాణహాని ఉందని బుర్ర దేవేందర్ గౌడ్ భార్య మాజీ ఎంపిటిసి బుర్రదీప పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. దీప ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై రమేష్ తెలిపారు.

# హనుమాన్ భక్తుల ప్రత్యేక పూజలు



పాలకుర్తి ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రం లోని హనుమాన్ భక్తులు పాటుమీద హనుమాన్ ఆలయం లో హనుమాన్ కి పంచామృత అభిషేకం చేసి,చందనం వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హనుమాన్ దీక్ష తీసుకున్న స్వాములకు గురు స్వామి దేవసాని రాంబాబు మాలాధారణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తితో దేవుని ధ్యానించి, 21 రోజులు నియమా నిష్ఠలతో ఉండాలని, మాల ధారణ చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు సామ రాంరెడ్డి,గుడ్ల రాజు,రాపోలు రాము,నరబోయినరమేష్, జీడీమహేష్,నిరంజన్ ,మామిండ్ల వీరస్వామి,దుంపల రామూర్తి,ఉదయ్ కుమార్,కొమ్ము రాము,పుట్ట సంపత్ వసూరి యశ్వంత్, నంద్యాల హేమంత్,వెంకట్రావ్ భక్తులు పాల్గొన్నారు.

## జెసిఎం సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు సమ్మర్ క్లాసులు

**- పాస్టర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జటంగి డేవిడ్**





దంతాలపల్లి ఏప్రిల్29 (సూర్య న్యూస్): జిల్లాపాస్టర్ల సంఘం ఉపాధ్యక్షులుపాస్టర్ డేవిడ్ మరియు గ్లోరీ ఆధ్వర్యంలో నిన్నటి సోమ మంగళవారాల్లో జేసిఎం ప్రార్థన మందిరం దంతాలపల్లి, తొర్రూర్ నందు చిన్న పిల్లల సమ్మర్ క్లాసులు నిర్వహించబడినది తొర్రూరు మరియు పరిసర గ్రామముల నుండి చిన్నపిల్లలు హాజరై ఆటలు పాటలు నేర్చు కొని సంతోషించారు ఈ కార్యక్రమానికి అలుగునూరు నుంచి కిరణ్ పాల్ వారి బృందంతో పాలుపంచుకున్నారు ముఖ్య అతిథులుగా పాస్టర్ జంగాల జాన్సన్ గారు హాజరైనారు మీరు మాట్లాడుతూ సమ్మర్ దినములలో పిల్లలు ఎండలకు వెళ్లి ఎండ దెబ్బ తగలకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం ఇలాంటి కార్యక్రమాలు ఇంకెన్నో జరగాలని పిల్లలందరినీ చైతన్యవంతులను చేయాలని వారు ఆకాంక్షించారు పిల్లలు కూడా ఇలాంటి క్లాసులు ఇంకా చాలా రోజులు జరిగితే బాగుండునని అభిప్రాయపడ్డారు జయప్రయాసాలకు ఓర్చి పిల్లలను ఇలాగ తీర్చిదిద్దినందుకు స్థానిక దైవజనులను అభినందించారు

## ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పట్ల మధు

**ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ రాష్ట్ర 5 వ మహసభలో ఎన్నిక**




మహబూబాబాద్ ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ (సూర్య) ఖమ్మం నగరంలో ఈనెల 25, 26 తేదీలలో జరిగిన ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఐదో మహాసభలలో మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలంలోని గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన పట్ల మధును ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు ప్రకటించారు.. ఈ సందర్భంగా పట్ల మధు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్నందుకు గాను రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నుకున్నందుకు ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో మహబూబాబాద్ జిల్లాలో ఎస్ఎఫ్ఐ సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు.పట్ల మధు ఎన్నిక కావడం పట్ల పలు సంఘాలు, రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలియ చేసారు.

# మండలంలో పర్యటించిన జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్





**- వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో ఉపాధి హామీ పనులు 6 గంటలకే ప్రారంభించాలి.**

**- వంగపల్లి గ్రామంలో నిర్మిస్తున్న చేపల చెరువు పరిశీలన**

**- జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్**

కమలాపూర్ ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ సూర్య :- హనుమకొండ జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు మంగళవారం కమలాపూర్ మండలంలో పర్యటించారు. వంగపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న చేపల చెరువును కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబుతో కలిసి పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ఎండలు ముదురుతున్న సందర్భంగా ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులను ఉదయం 6 గంటలకే ప్రారంభించాలని ఆదేశించారు. పని ప్రదేశంలో తప్పనిసరిగా ఉపాధి హామీ కూలీలకు తాగునీటి సౌకర్యంతో పాటు నీడ, ప్రథమ చికిత్స సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో కనీసం 200 మంది కూలీలకు ఉపాధి హామీ పని తప్పనిసరిగా కల్పించాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు కొలతలపై అవగాహన కల్పించి కొలతల ప్రకారం పనిచేసే విధంగా 307 రూపాయల కనీస కూలీ పడేలా ఫ్లెక్సీల ద్వారా, దండోరా ద్వారా, ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా కూలీలకు అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి హామీలు ఎన్ని రకాల పనులు ఉన్నాయో అవి తప్పనిసరిగా చేసేలా చూడడంతో పాటు ప్రతి ఇంటికి ఉపాధి హామీ పథకంలో వ్యక్తిగత ఇంకుడు గుంత నిర్మించాలని, ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భవనాలకు వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోరు బావి దగ్గర రీఛార్జ్ స్ట్రక్చర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన పని దినాల ప్రకారం ప్రతి గ్రామంలో ఉపాధి హామీ సిబ్బంది ఆ గ్రామానికి సరిపోయే పని దినాలు కల్పించని పక్షంలో ఉపాధి హామీ ఉద్యోగులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఉపాధి హామీ ఉద్యోగులు పని దినాలు కల్పించని ఎడల సంబంధిత ఎంపీడీవో కి ఫిర్యాదు చేయాలని ఉపాధి హామీ కూలీలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ డిటిసి శ్రీధర్, ఏపీఓ రమేష్, ఈసీ కార్తీక్, టిఏ మానస, పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్ రెడ్డి, ఎఫ్ఏ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్





శాయంపేట, ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మాందారిపేట గ్రామంలో మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రారంబానికి ముందుగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు, నాయకులు శాలువాలు కప్పి సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం అయన మాట్లాడుతూ రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కల్వల సత్యనారాయణ,ఎంపీడివో ఫనిచెంద్ర,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి,పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి,వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ ను కలిసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య.ఏప్రిల్ 29.బయ్యారం మండలానికి చెందిన నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్,మండల యూత్ అధ్యక్షులు,మండ నాగరాజు కలిసి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ నీ రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డితో కలిసి ఘన స్వాగతం పలికారు.అనంతరం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కీసర గుట్టలో ప్రసిద్ధిగాంచిన శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ఉదయ్ భాను చిబ్,జక్కిడి శివ చరణ్ రెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## దుర్గమ్మ తల్లిని దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి.



కొత్తగూడ ఏప్రిల్ 29 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలంలోని రామన్నగూడెం తండాలోని ఐదేళ్ల కి ఒక్కసారి జరుపుకునే దుర్గమ్మ తల్లి పండగ కు మంగళవారం రోజున బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి దుర్గమ్మతల్లినిదర్శించుకున్నా రు,ఈ సందర్భంగా బడే నాగ జ్యోతి,మాట్లాడుతూరామన్నగూడెం తండా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని, వర్షాలు బాగా కురవాలని దేవుని ప్రార్థించానని అన్నారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు యాదవ్ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్, మాజీ ఎంపిటిసి నన్నబోతుల స్వప్న లింగన్న, మాజీ సర్పంచ్ అజ్మీర రజిత రమేష్ నాయక్, వాసం వెంకన్న కాసర్ల సాంబయ్య, లెక్కలపల్లి శ్రీను, బొల్లు రవి, గొర్రె అంచు, బంగారి నరేష్, రామన్నగూడెం తండా మాజీ సర్పంచ్ బానోత్ సుగుణ కిషన్, ఉప సర్పంచ్ తాడూరి ప్రభాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు దయాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకుంటున్న వేం.. సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ప్రత్యేక కృషితో...

# నెరవేరిన మానుకోట జిల్లా వాసుల కల...







### కేసముద్రంలో ప్రభుత్వ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల... 2025-26 విద్యా సంవత్సరం నుండి తరగతులు ప్రారంభం.. ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం... హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు..



కేసముద్రం, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ప్రత్యేక కృషితో మానుకోట జిల్లా వాసుల కల నెరవేరింది. కేసముద్రంలో ప్రభుత్వ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల కొలువుదీరి, 2025-26 విద్యా సంవత్సరం నుండి తరగతులు ప్రారంభించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ఇప్పటికే కేసముద్రం మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడంతో పాటు కేసముద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల,50 పడకల ఆసుపత్రి, సుమారు 50 కోట్ల రూపాయలతో రోడ్లు విస్తరణ,132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ , రెండు 33 కెవి సబ్ స్టేషన్లు, ఫైర్ స్టేషన్ సైతం మంజూరీ చేయించి కేసముద్రం పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకుంటున్నారు. కేసముద్రం మండలంలోని అర్పనపల్లి గ్రామానికి చెందిన వేం నరేందర్ రెడ్డి సీఎం సలహాదారులుగా కీలక బాధ్యతలు చేపట్టినప్పటి నుండి కేసముద్రం పట్టణ,మండల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. కేసముద్రం మండలం పై వరాలజల్లు కురిపిస్తున్న సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ఇటీవల ఆయన చూపిన ప్రత్యేక చొరవతో ప్రభుత్వం ఎస్ డీ ఎఫ్ నిధుల నుండి మండలంలో పౌర సదుపాయాలు,అభివృద్ధి పనులకు రూ.7 కోట్ల 56 లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయగా మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మనసున్న మారాజు వేం అని కొనియాడుతున్నారు. తాజాగా కేసముద్రంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల జిల్లా ప్రజలు,విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేసముద్రంకు పాలిటెక్నిక్ కళాశాల రావడంతో జిల్లా నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లి ఆ విద్యను అభ్యసించే విద్యార్థులకు దూర భారం తప్పనుంది. పాలిటెక్నిక్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండే 6 డిప్లొమా కోర్సులతో తరగతులు ప్రారంభం కానున్నాయి. ప్రతి కోర్సుకు 60 మంది విద్యార్థులు చొప్పున 360 సీట్లు ఉంటాయి. ప్రవేశ పరీక్ష అనంతరం అర్హులైన విద్యార్థులకు కౌన్సిలింగ్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ ఖమ్మం జిల్లా విద్యార్థులకు కేసముద్రం పాలిటెక్నిక్ కళాశాల వల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఈ విద్యా సంవత్సరం కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తరగతి గదులలో తరగతులు నిర్వహించనున్నారు. కేసముద్రం పాలిటెక్నిక్ కళాశాలలో ఏఐఎంఎల్, ఈఎస్ఈ, మెకానికల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్, మైనింగ్ కోర్సులు ప్రారంభం కానున్నాయి.94 మంది సిబ్బందితో సాంకేతిక విద్య కమిషనర్ ప్రతిపాదించిన విధంగా మూడు విద్యా సంవత్సరాలకు బోధన, బోధనేతర సిబ్బంది కోసం 94 పోస్టులతో పాటు రూ.70.55 కోట్ల నిధులను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల జిల్లా ప్రజలు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా అమీనాపురం గ్రామ శివారులో సేకరించిన 4 ఎకరాల 30 గుంటల భూమిలో ఈ విద్యా సంవత్సరంలోనే పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణాన్ని పూర్తిచేసి రానున్న విద్యా సంవత్సరంలో అక్కడే తరగతులు నిర్వహించేందుకు సీఎం సలహాదారులు నరేందర్ రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఏది ఏమైనా సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కేసముద్రం పట్టణం,మండలం పై ప్రత్యేక శ్రద్ధ చూపుతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకోవడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ వేం నరేందర్ రెడ్డిని అభినందిస్తూ తమ ఆప్యాయతను చాటుకుంటున్నారు.

## దశదినకర్మకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



కొత్తగూడ ఏప్రిల్ 29 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలం లోని కార్లాయి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కల్తీ నర్సయ్య తల్లి ఇటీవల కాలం చేశారు వారి దశదినకర్మకు కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య, ఆధ్వర్యంలో మంగళవారం రోజునదశ దినకర్మకు హాజరై వారిచిత్రపటానికిపూలమాలవేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. అనంతరం నర్సయ్యనుఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ప్రెసిడెంట్ సుంకర బోయిన మొగిలి గ్రామ పార్టీ అధ్యక్షులు ఇర్ప వెంకన్న, మాజీ సర్పంచ్ మండల అధికార ప్రతినిధి ఇర్పరాజేశ్వర్, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, సోలం వెంకన్న, కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు

## దేవేందర్ గౌడ్ పై దాడి చేసిన వారిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి..

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని డిమాండ్..



నడి కూడ ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ సూర్య: సోమవారం రాత్రి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ పై సొంతగూటి నాయకులే దాడి చేయడం అమానుషకరమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీలో చురుకైన క పనిచేస్తుంటాడని ఆయన పనితనం చూసి మండల అధ్యక్షుడిగా నియమించారని అలాంటి వ్యక్తిపై తన పార్టీలోని వ్యక్తుల దాడి చేయడం తీవ్ర విషాదంగా మారిందని దాడికి పాల్పడిన కాంగ్రెస్ నాయకులను వారిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని డిమాండ్ చేశారు.

## బ్రిడ్జి నిర్మించాలని ధర్నా.



కురవి ఏప్రిల్ 29,మేజర్ న్యూస్ (సూర్య ):పంట పొలాల్లోకి, విద్య, వైద్యానికి వెళ్లేందుకు గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం తో రవాణా సౌకార్యాలు లేక ఇబ్బంది పడాల్సివస్తుందని, హైవే పై బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కురవి మండలంలోని బేగావత్ తండా గ్రామానికి చెందిన రైతులు, గ్రామస్థులు గ్రీన్‌ఫీల్డ్ హైవేపై ధర్నా నిర్వహించారు.

## పాకిస్తాన్ ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన



కాజీపేట ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ (సూర్య) పల్గామాలో జరిగిన టెర్రరిస్టుల దాడిని ఖండిస్తూ ఏఐటియుసి హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు రీల్ పున్నం చందర్ ఆధ్వర్యంలో కాజీపేట జంక్షన్ సెంటర్లో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పున్నమి చందర్ మాట్లాడుతూ ఉగ్రంముకల కఠినంగా శిక్షించి కేంద్ర ప్రభుత్వం వెంటనే పాకిస్తాన్ పై తిరుగుబాటు చర్య తీసుకుని ఉగ్రవాదులను హతమార్చాలని డిమాండ్ చేస్తూ దేశ సమగ్రతను సమైక్యతను పరిరక్షించడానికి కాశ్మీర్ రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, స్వామి, కన్నా, మేరీ, లక్ష్మి, శాంభవి, బాబురావు, వేణు, చందు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు.



**-జిల్లా సంక్షేమాధికారి ధనమ్మ.**

కురవి ఏప్రిల్ 29,మేజర్ న్యూస్ (సూర్య ):బాల్య వివాహాలు ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు. జిల్లా సంక్షేమాధికారి ధనమ్మ అన్నారు. అక్షయ తృతీయ పురస్కరించుకొని బాల్య వివాహాలు జరగటానికి అవకాశం ఉండటం తో బాల్య వివాహ నిషేధ చట్టం 2006 పై కురవి వీరభద్ర స్వామి దేవాలయంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యం లో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్బంగా జిల్లా సంక్షేమ అధికారి దనమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను, వివరించారు. కురవి దేవాలయ పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా అధికారులు, పురోహితులు, గుడి సిబ్బంది అందరూ కలసి కట్టుగా పనిచేయాలని అన్నారు. బాల్య వివాహాలు జరిపించే వారి వివరాలను చైల్డ్ హెల్ప్ లైన్ ,పోలీస్ వారికి సమాచారం అందించాలని తెలిపారు. అనంతరం మండల రెవిన్యూ అధికారి శ్వేత బాల్య వివాహాల నిర్మూలన ,అనార్ధాలను పొందుపరిచిన గోడ పత్రిక ను ఆవిష్కరించి అవగాహన కల్పించారు. కార్యక్రమం లో డోర్నకల్ ప్రాజెక్టు సీడీపీవో లక్ష్మి ,ఐసీడీఎస్ సూపర్వైజర్ రమణ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం (డి సి పి యూ )బాలల సంరక్షణ అధికారులు నరేష్, వీరన్న, రమేష్ ,చైల్డ్ హెల్ప్ లైన్ (సి హెచ్ ఎల్ ) కో ఆర్డినేటర్ వెంకటేష్, అనిల్, కల్యాణి , దేవాలయ సిబ్బంది రవికుమార్, విజయ పురోహితులు శ్రీనివాస్ ఆంగన్‌వాడీ టీచర్లు (ఏ డబ్ల్యూ టి ఎస్ ), దేవాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులుఆడ మగ తేడా లేకుండా సమానంగా పెంచాలి



నెల్లికుదురు ఏప్రిల్ 29 మేజర్ న్యూస్(సూర్య) తల్లిదండ్రులు పిల్లలను ఆడ మగ తేడా లేకుండాసమానంగా పెంచాలని తొర్రూరు సిడిపిఓ అన్నారు.మంగళవారం మండలంలోని రాజుల కొత్త పెల్లి గ్రామంలోనిగ్రామపంచాయతీ ఆవరణంలో పంచాయతీ కార్యదర్శిఅధ్యక్షతన బాల్య వివాహాల నిరోధక చట్టం పై తొర్రూరు సిడిపిఓ అవగాహన కల్పించారు.అనంతరంవారు మాట్లాడుతూవివాహ వయసుఅమ్మాయికి18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు.ముందు ఆడపిల్లలుఎదగడానికి పోషకాహారం మంచి విద్యను అందించాలని, వివాహ అనంతరంచిన్న వయసులో గర్భధారణ వల్లతల్లి పిల్లలకు ప్రాణ నష్టమని,బాల్యవివాహాల కారణంగామాతృ శిశు మరణాలు అధికంగా సంభవిస్తాయని అన్నారు.ఆడపిల్లలను చంపుకోకూడదని ఆడపిల్లలను చదివించి ప్రతి రంగంలో రాణిస్తున్న మహిళలకు దీటుగా పెంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలోఎమ్ ఎల్ హెచ్పి సంధ్య,అంగన్వాడి టీచర్లు సారమ్మ,ఎల్లమ్మ, పద్మఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## 139వ "మే డే" స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కై పోరాడుదాం. ఐ ఎఫ్ టి యు మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి రాజమల్లు.




కొత్తగూడ ఏప్రిల్ 29 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ 139వ మే డే పోస్టర్లను ఐ ఎఫ్ టి యు జిల్లాసహాయకార్యదర్శిపసునూరిరాజమల్లుఆవిష్కరించారు. అనంతరంవారు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను అమలు చేసి దేశంలో ఉన్న 50 కోట్ల మంది కార్మికుల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత నరేంద్ర మోడీ ప్రభుత్వం విస్మరించడం శోచనీయమని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అధిపతులు అంబానీ,ఆదానీ లకు ప్రజా సంపదను కట్టబెట్టేందుకే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక వర్గానికి మరణశాసనం విధించారని ఆయన అన్నారు. అన్నదాత రైతన్న అంటూ భారత వ్యవసాయ రంగాన్ని బలిపీఠం ఎక్కిస్తున్న నరేంద్ర మోడీ రైతు వ్యతిరేక విధానాలను నివరించాలని పి రాజమల్లు, పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు వ్యతిరేక విధానాలను, అన్యాయాన్ని ప్రశ్నిస్తే, కార్మికుల్ని, నిర్బంధిస్తుందని ఆయన తెలిపారు. కేంద్ర సర్కార్ ఫాసిస్టు చర్యలతో పాలనకొనసాగిస్తూ,ఎమర్జెన్సీని మరిపిస్తోందని ఆయన అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి వేయడం ఆపి, రక్షించాలని, ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు 2016 అక్టోబర్ 26 తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని ఐ వెంకన్న, డిమాండ్ చేశారు. 139 వ మే డే ను గ్లోబల్ పెట్టుబడి తప్ప గ్లోబల్ శివశక్తిని కాదని మేడే సందర్భంగా ఐఎఫ్టియు జాతీయ కమిటీ ప్రత్యేకంగా పిలుపునిచ్చిందని ఆయన తెలిపారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ, లౌకికవిలువలనుపాతరేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని ఆయన అన్నారు. దేశంలోని కార్మికులందరికీ పీఎఫ్ ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలని ఆయన నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్వచ్ భారత్ లో అగ్ర భాగానఉన్నగ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధి కేటాయించి, ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చికాకు అమరవీరుల అమరత్వం స్ఫూర్తితో గ్రామ గ్రామీణ మేడే సభలు నిర్వహించి, కార్మిక ఉద్యమానికి సమర శంఖం పూరించాలని కార్మికలోకానికి. పిలుపునిచ్చారుఈకార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎఫ్ టి యు మహబూబాబాద్ జిల్లా నాయకులు గుగ్గిళ్ళ వెంకన్న, ఐలబోయిన నరేష్, కల్తీ రమణయ్య, తాళ్లపెల్లి ప్రభాకర్ ,కృష్ణ ధర్మపాషా గుగులోతురమేష్,తదితరులుపాల్గొన్నారు.

### కాజిపేట్ లో ఉచిత కరాటే శిక్షణ శిబిరం.

కాజీపేట ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ (సూర్య) వేసవికాల సెలవుల్లో విద్యార్థిని విద్యార్థులకు శుభవార్త. స్వార్డ్స్ కాయ్ షోటో ఖాన్ కరాటే అకాడమీ ఇండియా వారు మే 01వ తారీఖు నుండి మే 25వ తారీకు వరకు ఉచిత కరాటే శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కరాటే అకాడమీ ఫౌండర్ నాయిని సదానందం ఒక ప్రకటనలో తెలియజేశారు. కరాటే శరీర దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి మరియు ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేస్తూ, ఈ కరాటే శిక్షణ శిబిరాన్ని కాజీపేట లోని రైల్వే మజ్దూర్ యూనియన్ మీటింగ్ హాల్లో ప్రతిరోజు ఉదయం 6:00 గంటల నుండి 7:30 గంటల వరకు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ యొక్క శిక్షణ శిబిరానికి కోచ్ గా సి. హెచ్. దీపక్ సాయి బ్లాక్ బెల్ట్ సెకండ్ డాన్ వ్యవహరిస్తారు. ఈ సదవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసినారు. ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు తమ పేర్లను ఏప్రిల్ 30వ తారీఖు సాయంత్రం 6:00 గంటల లోపు నమోదు చేసుకోవాలని ఆయన కోరినారు. పూర్తి వివరములకు ఈ క్రింది నంబర్లకు 8106460678, 9849639227 కాల్ చేయండి.

# ప్రజా సమస్యలు తీర్చడంలో కాంగ్రెస్ ముందు ఉంటుంది





### ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ గండిపడ్డ చెరువుపనులుప్రారంభించిన ఎమ్మెల్యే....

నెల్లికుదురు ఏప్రిల్ 29 మేజర్ న్యూస్(సూర్య) నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పోరాటం చేస్తూప్రజా సమస్యలు తీర్చడంలోముందు ఉండేది కాంగ్రెస్ పార్టీఅనిమహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళినాయక్ అన్నారు. మంగళవారంమండలంలోని ఆలేరు గ్రామచెరువు గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా గండిపడడంతోఆ గండిపూడ్చే క్రమంలో ఎమ్మెల్యే మురళి నాయక్ కొబ్బరికాయ కొట్టిపనులను ప్రారంభించారు. అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూ గండిపడ్డ చెరువుకు మరమ్మత్తులు చేయించడానికి ఎఫ్ డి ఆర్ నిధులతోమంజూరైన49 లక్షల 50 వేల వ్యయంతోపనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు.

చెరువు గండి పూడ్చే పనులు నెలలో పూర్తి కావాలనిఆ పనులతో పాటుగా చెరువులో ఉన్న పిచ్చి మొక్కలను తీసేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ ,ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ మండల నాయకులు సత్యపాల్ రెడ్డి, ఆకుతోట సంతోష్, ఇట్టే దేవేందర్ రెడ్డి, మండల నాయకులు ఉన్నారు

# నాగారం గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో ఎమ్మెల్యే రేవూరి..








### ఎమ్మెల్యేను కోలాటాలతో ఘన స్వాగతం పలికిన మహిళలు

పరకాల రూరల్ ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ సూర్య: మంగళవారం పరకాల మండలం నాగారం గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలోజై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ఏర్పాటు చేయడం జరిగింది. నాగారంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. వారికి నాగారం గ్రామ మహిళ సోదరీలు కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామ బస్టాండ్ కూడలి వద్ద డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జమ్ము కశ్మీర్ పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ 2 నిమిషాల మౌనాన్ని పాటించారు. రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని గ్రామస్తులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం అవమానించిందని, రాజ్యాంగ పరిరక్షనే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం నిర్వహించడం జరుగుతుందని .రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో మరియు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి అంబేద్కర్‌ను అవమానిస్తూ,రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేస్తామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. కుల మతాలను రెచ్చగొడుతూ బిజెపి ప్రభుత్వం పబ్బం గడుపుతుందని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మరియు భారత రాజ్యాంగం పై బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ కట్కూరి స్రవంతి రెడ్డి పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పరకాల మండల మాజీ ఎంపీపీ స్వర్ణలత వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి బిక్షపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలపై యువత గురి

**- అన్ని పార్టీల పై టికెట్ కోసం ఒత్తిడి తీసుకువస్తున్న యువత**

**- ప్రజల నుండి డబ్బును మద్యాన్ని దూరం చేయడమే లక్ష్యంగా యువత ముందడుగు**

**- రాహుల్ గాంధీ,కేటీఆర్ లను ఉదాహరణగా తీసుకుంటున్న యువత**

**- నియోజకవర్గంలో ఓ పార్టీకి యువ ఎమ్మెల్యే ఇంకొక పార్టీకి యువ నేత ఇంచార్జీ**

**- అవకాశం ఇవ్వకపోతే స్వతంత్ర అభ్యర్థిగా నైనా పోటీకి సై అంటున్న యువత**




కమలాపూర్ ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ సూర్య :- హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం కు రాజకీయాల్లో ఎప్పుడూ ఒక ప్రత్యేక స్థానమే ఉంటుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం వినూత్న కార్యక్రమాలు చేపట్టి ఉప్పల్ రైలు రోకో తో దేశాన్ని ఇటు వైపు చూసేలా చేసింది. ఆ ఉద్యమంలో యువత పాత్ర కీలకం. ఏ పార్టీలో అయిన ఎమ్మెల్యే గెలవాలి అంటే ఆ పార్టీలో యువజన విభాగం,విద్యార్థి విభాగం అత్యంత కీలకంగా వ్యవహరిస్తాయి. అలాంటి యువత కి రాజకీయంగా ప్రత్యక్ష ఎన్నికల్లో అవకాశాలు శూన్యం. ఒక వేళ అవకాశం ఇచ్చిన వందలో ఒకరికి ఇచ్చి చేతులు దులుపుకోవడం పరిపాటి అయిపోయింది. చాలా మంది మేధావులు వివిధ రాజకీయ పార్టీల నేతలు బహిరంగ సభల్లో ఈ దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని ప్రసంగాలు ఇస్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం పెట్టడం లేదు. ఇది గమనించిన కమలాపూర్ మండలంలో వివిధ పార్టీలలో పని చేస్తున్న యువత ఈ సారి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశాలు ఇవ్వాలని అధిష్టానం ముందు బలంగా వాదనలు వినిపిస్తున్నారు. గ్రామాల్లో వాడకట్టుకు ఒక సమావేశం ఏర్పాటు చేస్తూ ఎన్నికల పోటీ పై వ్యూహాలు రచిస్తున్నారు. గతంలో సర్పంచ్ గా ఓడిపోతే ఎంపీటీసీ గా సీనియర్లకు అవకాశాలు ఇచ్చారని ఇప్పుడు అలా లేదని సీనియర్లు అంటే మాకు గౌరవం ఉందని అలా అని మా రాజకీయ జీవితాన్ని నిరుగార్చుకోమని ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వస్తున్నామని మా గెలుపులో సీనియర్లు భాగస్వాములు కావాలని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ నీ ప్రధాని నీ చేయాలని ఎలా కష్టపడుతున్నారో,తెలంగాణలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు నీ సీఎం చేయాలని ఎలా పరితపిస్తున్నారో వారిని ఆదర్శంగా తీసుకునే మేము కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని ఆయా పార్టీల యువ నేతలు బహిరంగంగానే చర్చించుకుంటున్నట్లు తెలుస్తుంది. దానితో పాటు హుజురాబాద్ ఉప ఎన్నికల నుండి ప్రజలు ఓటుకు డబ్బును మద్యాన్ని ఆశీస్తూ ఓటు వేయడానికి కూడా వెనుకడుగు వేస్తున్నారని అలాంటి వారి నుండి డబ్బును మద్యాన్ని దూరం చేస్తూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ముందుకు సాగేలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఓటుకు ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా ఎన్నికల్లో పోటీ చేస్తూ గ్రామ అభివృద్ధి కోసం వారు చేయబోయే పనులను మేనిఫెస్టో రూపంలో ప్రజల ముందు ఉంచబోయే ప్రయత్నం మొదలు పెట్టినట్లు సమాచారం. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి నుండి పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి ఒడితల ప్రణవ్ బాబు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ కి గట్టి పోటీ ఇచ్చి చివరకు యువ నాయకుడు పాడి కౌశిక్ రెడ్డి కి శాసనసభ్యుడిగా ప్రజలు అవకాశం ఇచ్చారు. మొదటి సారి ఎన్నికల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ యువ నేత ప్రణవ్ బాబు ఓడిపోయిన మంచి ఓట్లే సాధించారు. అలా ఆ పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన యువత స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడం కోసం సీట్లు అడగడం తప్పు లేదని రాజకీయ మేధావులు అంటున్నారు. డబ్బే రాజకీయంగా చూడకుండా యువత అవకాశాలు ఇచ్చి వారి గెలుపు కోసం కృషి చేయాలని రాజకీయ విశ్లేషకులు రాజకీయ పార్టీలకు సూచనలు చేస్తున్నారు. మండలంలో ప్రధాన పార్టీలు యువతకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో చూడాలి మరి.

# రిటైర్డు ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలి

**టాప్రా ఆధ్వర్యంలో ప్రభుత్వ పెన్షనర్ల రాష్ట్ర స్థాయి మహా ధర్నా**

కాజీపేట ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) ఆధ్వర్యం లో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మహా ధర్నా రాష్ట్ర అధ్యక్షులు పోతుల నారాయణ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి సంధానకర్తగా వ్యవహరించారు. ధర్నా శిబిరాన్ని టిజిఇజేయేసీ ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు ప్రారంభిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల, టీచర్ల, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున ఉద్యమించడానికి సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 27 డిపార్ట్ మెంట్ల సమస్యల పరిష్కారానికి డిపార్ట్మెంట్ వారిగా డిమాండ్లకు సమాధానం ఇవ్వమంటే ఇప్పటికి 9 డిపార్ట్మెంట్స్ నోటు పంపించాయన్నారు. పూర్వ ఎంఎల్సీ ఎ. నర్సిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయలేని విధంగా కేంద్రం ఆదేశాలిస్తోందనీ, సిపియస్ ని రద్దు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాలు అనకుండా చేస్తోందని విమర్శించారు. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా భావావేశాలు రెచ్చగొట్టే పనులు మానుకోవాలన్నారు. సిఐటియు నాయకులు వివిస్ రావు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఉద్యోగుల, పెన్షనర్ల, కార్మికుల సంక్షేమం కోసం పని చేయడం లేదని, కేవలం కార్పొరేట్లు, కాంట్రాక్టర్ల కోసమే పని చేస్తుందని ఈ విధానం మార్చుకోకపోతే గత ప్రభుత్వాన్ని దించేసినట్లే ఈ ప్రభుత్వాన్ని దించేసే పరిస్థితి తెచ్చుకోవద్దని కోరారు. తాప్రా సీనియర్ నాయకులు ఎంఎన్ రెడ్డి మాట్లాడుతూ పెన్షనర్లకు రావలసిన బెనిఫిట్లు చెల్లించకపోవడం సమంజసం కాదన్నారు. పూర్వ ఎన్జిఓ నాయకులు యు. అంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఉద్యోగ సంఘాలను చీల్చి నాయకులను తమ ఆధీనంలో పెట్టుకుని ఉద్యమాలు రాకుండా లోపాయకారి విధానాలు అవలంబించడం సరికాదని, సంఘాలన్నీ కలిసి ఉద్యమించాలని కోరారు. టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షులు చావా రవి మాట్లాడుతూ మార్చి 2024 తదుపరి రిటైరైన వారికి సంవత్సర కాలం గడుస్తున్నా పెన్షనర్ బెనిఫిట్లు చెల్లించలేదన్నారు. చెల్లించాల్సిన బకాయిలే కాకుండా ప్రభుత్వం దగ్గర ఉద్యోగులు తమ సర్వీసు కాలమంతా పొదుపు చేసి దాచుకున్న పిఎఫ్, ఎల్ఐ డబ్బులు కూడా చెల్లించకపోవడంతో పెన్షనర్లు తీవ్ర నిరాశలో ఉన్నారన్నారు. వెంటనే వారికి చెల్లించాల్సిన బెనిఫిట్లన్నీ చెల్లించాలని డిమాండ్ చేశారు. తాప్రా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ పెన్షనర్లకు రావలసిన 5డిఆర్లు మంజూరు చేయాలనీ, వేతన సవరణ కమిషన్ రిపోర్టు తెప్పించుకుని అమలు చేసే ప్రక్రియ మొదలు పెట్టాలన్నారు. తాప్రా ఉపాధ్యక్షులు మచ్చా రంగయ్య మాట్లాడుతూ తెలంగాణ మొదటి వేతన సవరణ కమీషన్ సూచనలు మేరకు 20 సంవత్సరాల సర్వీసుకు పూర్తి పెన్షన్ చెల్లించే ఉత్తర్వులను వెంటనే విడుదల చేయాలనీ, రూ 398 ల వేతనం పై పని చేసిన స్పెషల్ టీచర్ సర్వీసుకు ఆం. ప్ర. ప్రభుత్వం మాదిరిగా నోషనల్ ఇంక్రిమెంట్లు ఇస్తూ పెన్షనరీ బెనిఫిట్స్ కు అనుమతించాలని కోరారు. తాప్రా ఉపాధ్యక్షురాలు డా ఎల్ అరుణ మాట్లాడుతూ పెన్షనర్లు ఎదుర్కొనే ప్రధాన సమస్య ఆరోగ్య సమస్య అంటూ ప్రభుత్వ హెల్త్ స్కీంకు సంబంధించిన హెల్త్ కార్డులు ఏ ఆసుపత్రిలో కూడా పని చేయడం లేదని ఈహెచ్ఎస్ స్కీంను అన్ని ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యానికి అయ్యే ఖర్చుల రేట్లు ప్రస్తుత రేట్లకు అనుగుణంగా సవరించాలన్నారు. సీనియర్ నాయకురాలు కమల కుమారి మాట్లాడుతూ మెడికల్ రీఎంబర్స్ మెంట్ ప్రతిపాదనలు సంవత్సరాలు గడుస్తున్నా చెల్లింపులు జరగడం లేదని మూడు నెలల్లో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. డిప్యూటీ జనరల్ సెక్రటరీ సీతారాం మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. ధర్నాలో రాష్ట్ర నాయకులు ప్రభాకర్ నాయర్, ఎం నరహరి, కె నాగేశ్వర్ రావు, స్వరాజ్ కుమార్, బ్రహ్మయ్య, లక్ష్మి నారాయణ, జనార్ధన్, నర్సింగరావు, రామారావు, రమేశ్, రాధాకృష్ణ, వి. కృష్ణ మోహన్, రామదాస్, జగదీశ్వర్, బాలరాజు, శ్యాంసుందర్, జి. అశోక్ తదితరులు పాల్గొన్నారు.